# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
29-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 189

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఢిల్లీకి ఆ ఆరుగురి పేర్లు!

- రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల సిఫారసు
- చివరి నిమిషంలో కొత్త వారి పేర్లు
- అభ్యర్థులను ఖరారు చేయనున్న ఏఐసీసీ

తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. వచ్చే ఏడాది మార్చిలో తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. అందుకే ఆరు నెలలు ముందుగానే ఎన్నికల సంఘం సన్నాహాలు మొదలుపెట్టింది. ఓటర్ల జాబితాకు సంబంధించి.. కొత్త ఓట్ల చేర్పులు.. పాత ఓట్లకు సంబంధించి ఫారం 8 సమర్పణ వంటి ప్రక్రియను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులను ప్రకటిస్తే వారు ఆ ప్రక్రియలో భాగస్వామ్యం అవుతారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అందుకే అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రయత్నాలను మొదలుపెట్టాయి. అందులో భాగంగానే అధికార కాంగ్రెస్ పార్టీ సైతం వీలైనంత త్వరగా అభ్యర్థులను ప్రకటించాలని చూస్తోంది. అయితే ఈ రెండు స్థానాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో విపరీతమైన

- మిగతా 2వ పేజీలో

## క్యాబినెట్‌లోకి సొంత టీం!

- ఢిల్లీకి సీఎం రేవంత్
- మంత్రివర్గ విస్తరణ కొలిక్కి తెచ్చే అవకాశం
- అధిష్టానానికి తన వారి పేర్లు సిఫార్సు చేసే ఛాన్స్



తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతా సైలెంట్ గా ఉంది. మంత్రి కొండా సురేఖ పై వేటు పడిన తర్వాత సీనియర్ నేతలు సైలెంట్ గా ఉంటున్నారు. చివరకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలు కూడా చాలా సైలెన్స్ పాటిస్తున్నారు. కొండా సురేఖ విషయంలో సీఎం రేవంత్ మాటకు హై కమాండ్ పూర్తిగా ప్రాధాన్యమిచ్చింది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** క్రమశిక్షణ విషయంలో కట్టు దాటితే వేటు తప్పదు అనే సంకేతాలు పంపించింది. అప్పటినుంచి కాంగ్రెస్ లో అసంతృప్తి స్వరాలు మూతపడ్డాయి. బహిరంగంగా మాట్లాడేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఆపై తమకు మంత్రి పదవులు కావాలంటూ బాహటంగా వ్యాఖ్యానించడం లేదు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సీఎం రేవంత్ ఢిల్లీ బాట పడుతున్నారు.

- మిగతా 2వ పేజీలో



## రైతులకు దసరా బోనాంజ!

ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.6000

అక్టోబర్ మొదటి వారంలో పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ

సన్నాహాలు మొదలుపెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : ఏపీ రైతులకు గుడ్ న్యూస్. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పై కీలక అప్డేట్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సాగు సహాయం కింద ఏడాదికి 20వేల రూపాయలు అందిస్తున్న సంగతి తెలిసిందే. పిఎం కిసాన్ కింద ఏటా రైతులకు

- మిగతా 2వ పేజీలో

గాంధీ పరివార్ అంటూ కొత్త నినాదం

రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే ఏకైక లక్ష్యం అంటూ వాదన

సొంత పార్టీలో సీనియర్లకు చెక్

## రాటుదేలిన రేవంత్!

జాతీయస్థాయి నాయకుడిగా అవతరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ సీఎం రేవంత్ తన రాజకీయానికి మరింత పదును పెడుతున్నారు. ఒకవైపు రాజకీయ ప్రత్యర్థులను వెంటాడుతూనే.. మరోవైపు సొంత పార్టీలో ఉండి తనను దెబ్బతీయాలని చూస్తున్న

- మిగతా 2వ పేజీలో

## వరంగల్‌లో విరిగిన గులాబీ రెక్కలు!

రోజురోజుకు బలహీనం అవుతున్న బీఆర్ఎస్

నేతలు గుడ్ బై చెప్పడంతో గణనీయంగా తగ్గిన బలం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** వరంగల్ లో బిఆర్ఎస్ వింత పరిస్థితి ఎదుర్కొంటుంది. ఆ పార్టీ రోజురోజుకు ప్రభావం తగ్గుతోంది.

## ఈడిపై బీఆర్ఎస్ దండయాత్ర!




మంత్రి పొంగులేటి టార్గెట్

రెండేళ్ల కిందట కార్యాలయం పై జరిగిన తనిఖీల మాటేంటి

గులాబీ పార్టీ నేతల నిలదీత

గులాబీ పార్టీ వినూత్న నిరసన

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో గులాబీ పార్టీ విచిత్ర పరిస్థితిని ఎదుర్కొం టోంది. పదేళ్లపాటు తెలంగాణను పాలించిన ఆ పార్టీ వైఫల్యాలను కాంగ్రెస్ బయటపెడుతోంది. అయితే కాంగ్రెస్ ను టార్గెట్ చేసుకుని గులాబీ పార్టీ వినూత్న ఆందోళనలకు తెరతీసింది. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించి పాత ఈడీ కేసుల విచారణ ఏమైందంటూ ప్రశ్నిస్తూ ఆందోళన బాట పట్టింది.

2, 3లో



## వలపు వల.. పడితే అంతే!

కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాలు

హైదరాబాదులో ఓ డాక్టర్ ఖాతా నుంచి రూ.14 కోట్లు మాయం చేసిన వైనం

తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలుగు రాష్ట్రాల్లో సైబర్ నేరాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ప్రతిరోజు ఏదో ఒక చోట సైబర్ నేరాలు జరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్కు చెందిన ఓ డెంటల్ వైద్యుడు, వ్యాపారవేత్త అయిన ఓ నలభై నాలుగు సంవత్సరాల డాక్టర్ ఒక వలపు వలకు చిక్కుకున్నాడు. చదువుతోపాటు వృత్తిలో ఎంతో అనుభవం ఉన్న ఆ వైద్యుడు..

## జనసేనలోకి వంగవీటి!




విజయవాడ మేయర్ పదవి కోసం పవన్ వ్యూహం

రాధాకృష్ణను పార్టీలోకి ఆహ్వానించి అప్పగించేందుకు ప్రయత్నం

మారనున్న బెజవాడ రాజకీయం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో** వంగవీటి రాధాకృష్ణ జనసేన లో చేరుతారా? త్వరలో ఆయన పవన్ సమక్షంలో

3లో



## సీఐ ఖాజా అలీది గుండెపోటు కాదా?

విజయవాడ సచివాలయ ఉద్యోగుల నిరసనలు సర్కిల్ ఇన్స్పెక్టర్ మృతి

తోపులాట కారణం అంటూ కానిస్టేబుల్ ఫిర్యాదు

సీరియస్ గా దృష్టి పెట్టిన

## రుషికొండ భవనాలను ఏం చేద్దాం?!

తర్జనభర్జనలో కూటమి ప్రభుత్వం

ఈ నెలాఖరు నాటికి నిర్ణయం ..లీజుకు ఇచ్చే అవకాశం



**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** రుషికొండ భవనాల విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర అంతర్మధనంలో ఉంది. ఆ భవనాల వినియోగంపై ఏ నిర్ణయం కూడా తీసుకోలేకపోతోంది. అయితే తాజాగా ఈ అంశంపై స్పందించారు

3లో

## ఖైరతాబాద్‌లో సీన్ మారింది!

- దానం ఎపిసోడ్‌కు ఫుల్‌స్టాప్.. సీటు ఖాళీ.. ఇక ఉప ఎన్నికకు రంగం సిద్ధం
- దానం నాగేందర్ సభ్యత్వం రద్దు.. ఖైరతాబాద్ సీటు ఖాళీగా అధికారిక ప్రకటన
- 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత అమల్లోకి వచ్చినట్లు గెజిట్‌లో స్పష్టం
- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు.. ముగిసిన న్యాయపోరాటం
- మళ్లీ ఎన్నికల బరిలోకి వస్తానన్న దానం నాగేందర్.. ఖైరతాబాద్‌పై ఆసక్తి





# క్యాబినెట్‌లోకి సొంత టీం!

దీంతో మళ్లీ మంత్రివర్గ విస్తరణ మాట ప్రధానంగా వినిపిస్తోంది.సిడబ్ల్యూసి సమావేశానికి హాజరు.. ఢిల్లీలో జరుగుతున్న సిడబ్ల్యూసి సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ హాజరవుతున్నారు. పనిలో పనిగా రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, ఖైరతాబాద్ ఉప ఎన్నిక, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థుల ఎంపిక వంటి వాటిపై సీఎం రేవంత్ ఒక తుది నిర్ణయానికి రానున్నారు. హై కమాండ్ కు అన్ని రకాల పరిస్థితులను వివరించి అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. అందుకే ఈసారి సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటన ఎంతగానో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికలకు మరి రెండేళ్లు వ్యవధి ఉండడంతో రేవంత్ కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు కూడా ప్రచారం నడుస్తోంది.

**సర్వత్రా ఆసక్తి..**

రాష్ట్రంలో పాలనాపరమైన ప్రాజెక్టులు, రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో సీఎం ఢిల్లీ వెళ్తుండడం ఆసక్తి రేకెత్తిస్తోంది. సి డబ్ల్యూ సి సమావేశానికి మాత్రమే కాదు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్ తదితర అగ్రనేతలతో సీఎం రేవంత్ భేటీ అవుతున్నారు. ప్రధానంగా వీరి మధ్య పెండింగ్లో ఉన్న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం చర్చించే ఛాన్స్ ఉంది. కేబినెట్లో ఖాళీగా ఉన్న మంత్రి పదవుల భర్తీ, సామాజిక సమీకరణల సమతుల్యత, పనితీరు ఆధారంగా ఒకరిద్దరూ మంత్రుల శాఖల మార్పుపై అధిష్టానంతో రేవంత్ సమగ్రంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. పార్టీ పగ్గాలు చేపట్టి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. పెండింగ్లో పెడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ అంశాన్ని రేవంత్ ఫైనలైజ్ చేస్తారని తెలుస్తోంది. వచ్చే రెండేళ్ల కాలం మంత్రుల నుంచి సంపూర్ణ సహకారం అందేలా.. తనకంటూ ఒక సొంత టీం కావాలని అధిష్టానాన్ని కోరే అవకాశం ఉంది. ఇప్పటికే క్యాబినెట్ లో ఉన్న ఒకరిద్దరు మంత్రులు పట్ల రేవంత్ అసహనంతో ఉన్నారు. అయితే ఇప్పుడు కొత్తగా మంత్రివర్గంలోకి తీసుకునే వారిలో తన వర్గం వారే ఉండాలని రేవంత్ బలంగా కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# రైతులకు దసరా బోనాంజ!



## మొదటి విడత సాయం అందజేత..

ఈ ఖరీఫ్ కు సంబంధించి మొదటి విడత సాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అందించారు. 46.85 లక్షల మంది రైతు కుటుంబాలకు ప్రయోజనం చేకూరింది. మొత్తం రూ.3125.47 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసింది. ఇప్పుడు రెండో విడతలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను కలిపి ఒక్కో రైతుకు ఆరువేల రూపాయల చొప్పున అందించనున్నారు. రైతులు ఇంకా తమ ఈ కేవైసీ పూర్తి చేయకపోతే.. వారి తదుపరి జమను నిలుపుదల చేసే అవకాశం ఉంది. అందుకే దానిని పూర్తి చేయాలంటున్నారు అధికారులు.. మొత్తానికైతే దసరా ముందే రైతు ఖాతాల్లో నగదు జమ చేస్తుండడం విశేషం.

రూ.6000 సాయం అందిస్తోంది కేంద్రం. మరోవైపు అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం మరో 14 వేల రూపాయలు జమ చేసి.. మొత్తం 20 వేల రూపాయలుగా అందజేస్తోంది. కేంద్ర ప్రభుత్వం మూడు విడతల్లో రెండు వేల రూపాయల చొప్పున సాయం అందిస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం సైతం 14 వేల రూపాయలను మూడు విడతల్లో విభజించి అందిస్తోంది. గత ఏడాది విజయవంతంగా అందించగలిగింది.

**దేశవ్యాప్తంగా కేంద్రం..**

ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన కొద్ది సంవత్సరాలు తర్వాత పీఎం కిసాన్ కింద దేశవ్యాప్తంగా రైతులకు ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున సాయం అందిస్తూ వచ్చారు. 24వ విడతకు సంబంధించి అందించాల్సి ఉంది. అయితే గతంలో వైసిపి ప్రభుత్వం రైతు భరోసా పేరుతో సాయం అందిస్తూ వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అందించే 6000 రూపాయలకు తోడుగా.. మరో రూ.7500 జత చేసి.. రూ.13500 అందించేది. అయితే తాము అధికారంలోకి వస్తే రైతులకు సాయాన్ని 20వేల రూపాయలకు పెంచుతామంటూ చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం ప్రారంభించారు.

**వినాయక చవితికి ముందే..**

పీఎం కిసాన్ 24వ విడత సాయాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. వాస్తవానికి వినాయక చవితి ముందు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయాలని చూసింది. కానీ సాధ్యం కాలేదు. అయితే ఇప్పుడు దసరాకు ముందే అందించాలని నిర్ణయించడం విశేషం. అక్టోబర్ మొదటి వారంలో పీఎం కిసాన్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు మొదలుపెట్టింది. అయితే కేంద్రం 2000 రూపాయలు అందించనుండగా.. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద మరో నాలుగు వేల రూపాయలను జత చేసి.. 6000 రూపాయలను అందించనుంది. అందుకు సంబంధించి రాష్ట్ర యంత్రాంగం సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ పథకానికి సంబంధించి నిధులు పొందే రైతులు తమ కేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాటుదేలిన రేవంత్!

(మొదటి పేజీ తరువాయి)



వారికి సరైన సమాధానం చెప్పాలని చూస్తున్నారు. కాంగ్రెస్ హై కమాండ్ పేరు చెప్పుకొని పార్టీలో ఒక అస్పష్ట వాతావరణానికి ప్రయత్నిస్తున్న సీనియర్ల ఆగడాలకు చెక్ పెట్టాలని చూస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్ర నేతలతో మరింత నమ్మకంగా ఉండాలని భావిస్తున్నారు. తద్వారా కాంగ్రెస్ అగ్ర నేతల పేరు చెప్పుకొని సొంత పార్టీలో అగాధం సృష్టించాలనుకున్న వారికి గట్టి సమాధానం ఇవ్వాలని చూస్తున్నారు. కేరళలో పర్యటిస్తున్న సీఎం రేవంత్.. గాంధీ పరివార్, దేశ రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే తన రాజకీయ జీవితంలో మిగిలి ఉన్న ఏకైక లక్ష్యం అంటూ స్పష్టం చేశారు.

**గొప్ప విధేయత..**

సాధారణంగా రాజకీయాల్లో వాడే నినాదాలు కంటే అత్యంత తీవ్రమైన త్యాగం, ప్రాణత్యాగం అనే పదాలను ఉపయోగించి కాంగ్రెస్ అధిష్టానం వద్ద తన విధేయతను ప్రకటించారు రేవంత్ రెడ్డి. అత్యంత పదునైన అస్త్రాన్ని ప్రయోగించారు. రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేశారో లేదో బిజెపి తీవ్రమైన రీతిలో స్పందించింది. దేశం కోసం, రాజ్యాంగ రక్షణ కోసం ఎవరైనా ప్రాణాలు ఇస్తారంటే అర్థం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అదే సమయంలో స్వార్థ రాజకీయ కుటుంబం కోసం, నకిలీ గాంధీల కోసం ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ప్రాణత్యాగానికి సిద్ధపడటం ఏమిటని మండిపడింది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఒక సీఎం.. ఒక కుటుంబం పట్ల ఈ స్థాయిలో గుడ్డి విధేయత చూపడం.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆమోదయోగ్యం కాదని విమర్శించారు బిజెపి నేతలు.

**అంతా ప్రణాళికతోనే..**

తెలంగాణ సీఎం రేవంత్ పక్కా ప్రణాళికతోనే తన రాజకీయ వ్యూహం అమలు చేస్తున్నారు. ఆయన పొలిటికల్ జర్నీ పరిశీలిస్తే.. కాంగ్రెస్ మూలం లేదు. ఒక ఏబీవీపీ కార్యకర్తగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. అటు తరువాత తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలంగా కీలకంగా వ్యవహరించారు. కెసిఆర్ నాయకత్వంతో పాటు పార్టీని తీవ్రంగా వ్యతిరేకించే శక్తులను ఏకీకృతం చేసే వ్యూహంలో భాగంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వతహాగా కాంగ్రెస్ మనిషి కాకపోవడంతో.. పార్టీలో సీనియర్ల నుంచి.. ప్రత్యర్థుల నుంచి ఆయనపై ఏదో ఒక రూపంలో రాజకీయ దాడి జరుగుతూనే ఉంది. అందుకే ఇప్పుడు తాను పక్కా కాంగ్రెస్ నేతను అని.. హై కమాండ్ కు తిరుగులేని నమ్మకుస్తుడిని అని చాటుకోవడానికి ఇటువంటి తరహా ప్రకటనలు చేసి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**వారికి చెక్ పెట్టేందుకు..**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప గ్గాలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి తన నిర్ణయాలు, పరిపాలనలో సొంత ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ సొంత పార్టీలో సీనియర్లను, అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. ఇది రాజకీయంగా ఆయనకు ఇబ్బందికరంగా మారింది. దీనిని అధిగమించాలంటే ఢిల్లీ పెద్దల పూర్తి మద్దతు వారికి అవసరం. అందుకే అగ్రనేత రాహుల్ గాంధీ మద్దతు కోసం బలంగానే ప్రయత్నిస్తున్నారు. గాంధీ పరివార్ వైపు సైనికుడుగా నిలబడతానని చెప్పడం ద్వారా.. కేంద్ర పెద్దలకు గట్టి సంకేతాలు పంపారు. ఈ ప్రకటన ద్వారా రాష్ట్రంలో తన సీఎం కుర్చీని మరింత భద్రపరుచుకోవడంతోపాటు.. జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ టీం లో అత్యంత నమ్మకమైన నాయకుడిగా స్థానం సంపాదించారు. రేవంత్ రెడ్డి చేసిన ఈ ప్రాణత్యాగం కామెంట్ క్లాసిక్ కాంగ్రెస్ మార్కు రాజకీయంలో భాగమే..

## ఎమ్మెల్సీ ఎన్నికలపై కేటీఆర్ స్పెషల్ ఫోకస్.. నేతలకు కీలక దిశానిర్దేశం!

- మూడు ఉమ్మడి జిల్లాల నేతలతో తెలంగాణ భవన్‌లో భేటీ
- పట్టభద్రుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన
- నియోజకవర్గాల వారీగా సమన్వయంతో పనిచేయాలని ఆదేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటుతామన్న కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 28: తెలంగాణలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ బీఆర్ఎస్ తన ఎన్నికల కసరత్తును ముమ్మరం చేసింది. ఇప్పటికే వరుస సమావేశాలతో పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తాజాగా తెలంగాణ భవన్‌లో కీలక భేటీ నిర్వహించారు. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన పార్టీ నేతలతో సమావేశమైన ఆయన.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

**ఎన్నికలపై ఇప్పటి నుంచే ఫోకస్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఓటర్ల నమోదు ప్రక్రియ కీలక దశకు చేరుకోవడంతో బీఆర్ఎస్ ముందుగానే రంగంలోకి దిగింది. అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా పార్టీ నేతలు పనిచేయాలని కేటీఆర్ సూచించారు. ప్రత్యేకంగా పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాల్లో అర్హులైన పట్టభద్రులు కూడా ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలని ఆయన సూచించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఓటర్ల నమోదు ప్రక్రియను కేవలం సాధారణ కార్యక్రమంగా కాకుండా ఎన్నికల సన్నద్ధతలో ముఖ్యమైన అంశంగా తీసుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, ఇతర ముఖ్య నాయకులతో కేటీఆర్ చర్చించారు.

# ఖైరతాబాద్‌లో సీన్ మారింది!

హైదరాబాద్, సెప్టెంబర్ 28: ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం విషయంలో ఇంతకాలం కొనసాగిన న్యాయపరమైన ఉత్కంఠకు మరో కీలక పరిణామంతో తెరపడింది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు తెలంగాణ శాసనసభ అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 26న అసెంబ్లీ కార్యదర్శి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో ఈ పరిణామం అధికారిక రికార్డుల్లోకి వెళ్లింది. నాగేందర్ సభ్యత్వం 2024 ఏప్రిల్ 23 నుంచే రద్దయినట్లు గెజిట్‌లో పేర్కొన్నారు.

**అసలు వివాదం ఎక్కడ మొదలైంది?**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. అయితే 2024లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేశారు. అదే సమయంలో ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతుండటంతో పార్టీ ఫిరాయింపుల అంశం తెరపైకి వచ్చింది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పీకర్‌ను ఆశ్రయించారు. అయితే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ పిటిషన్లను తిరస్కరించారు. దీంతో ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న కీలక తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది.అంతేకాదు, ఈ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఫలితంగా ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కూడా అదే తేదీ నుంచి ఖాళీగా మారినట్లు కోర్టు పేర్కొంది.

**సుప్రీంకోర్టులోనూ ఊరట దక్కలేదు**

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సెప్టెంబర్ 24న సుప్రీంకోర్టు ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. దీంతో దానం నాగేందర్ అనర్హతపై న్యాయపరమైన సవాల్‌కు తెరపడింది.

**ఇప్పుడు గెజిట్‌తో అధికారిక ముద్ర**

హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల అనంతరం తెలంగాణ అసెంబ్లీ తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దానం నాగేందర్ ఖైరతాబాద్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేగా 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హుడిగా ఉన్నట్లు ఇందులో పేర్కొన్నారు. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ఉన్నట్లు అధికారికంగా నమోదు అయింది. ఇక ఈ పరిణామంతో ఖైరతాబాద్ ఉప ఎన్నికపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి మరింత పెరిగింది. అయితే ఉప ఎన్నికకు సంబంధించిన అధికారిక షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించాల్సి ఉంది. మరోవైపు, హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే దానం నాగేందర్ తాను మళ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు.

# ఈడిపై బీఆర్ఎస్ దండయాత్ర!

హైదరాబాదులోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టింది. రెండేళ్ల కిందట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయాల్లో జరిగిన తనిఖీలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏంటి అని గులాబీ పార్టీ నేతలు డిమాండ్ చేయడం విశేషం.

**డ్యామేజ్ ను అధిగమించేందుకు..**

ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో గులాబీ పార్టీకి డ్యామేజ్ జరిగింది. ముఖ్యంగా కెసిఆర్ ఫ్యామిలీ ఆస్తుల వివరాలను సీఎం రేవంత్ నిండు సభలో వెల్లడించారు. ఆధారాలు, వివరాలతో సహా బయటపెట్టారు. అంతటితో ఆగకుండా కేటీఆర్ తో పాటు కేసీఆర్ ఫామ్ హౌస్ లలో ప్రభుత్వ, అటవీ శాఖ ఆస్తులు ఉన్నాయని కూడా ఆరోపణలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫామ్ హౌస్ లపై దండయాత్రలు కూడా చేశాయి. ఈ మొత్తం వ్యవహారంలో గులాబీ పార్టీకి భారీగా డ్యామేజ్ జరిగింది. అగ్ర నేతలపై అవినీతి మచ్చ మరింత బలపడింది. అయితే ఇప్పుడు గులాబీ పార్టీ వాటిని అధిగమించేందుకు ప్రాజెక్టుల బాట, తాజాగా ఈడి కార్యాలయ బాట చూస్తుంటే ఆ పార్టీ ఫ్రస్టేషన్ ఇట్టే అర్థమయిపోతోంది.

**రెండేళ్ల కిందట తనిఖీలపై..**

రెండేళ్ల కిందట.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయాల లో ఈడి తనిఖీలు చేసింది. అప్పట్లో అది ఒక సంచలనం. అయితే దాని విచారణ ఏమయిందంటూ సోమవారం ఉదయం గులాబీ పార్టీ ఆందోళన బాట పట్టడం విశేషం. ఏకంగా ఈడి కార్యాలయం ఎదుట బైఠాయించడంతో పోలీసులు వారిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు సంబీర్ పూర్ రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల అనుమతితో ఒక ప్రతినిధి బృందం అధికారులను కలిసి వినతి పత్రం కూడా అందించారు. అయినా సరే పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. మరోవైపు ఈ ఘటనపై కేటీఆర్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. అధికార పక్షానికి ఒక న్యాయమా? విపక్షాలకు మరో న్యాయమా? అంటూ నిలదీశారు.

**తీవ్ర చర్చ..**

తెలంగాణలో బిఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర చర్చ నడుస్తోంది. చట్టబద్ధంగా నడిచే కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరులో జోక్యం చేసుకునే హక్కు ఏ రాజకీయ పార్టీకి ఉండదు. దర్యాప్తు ఏ దశలో ఉందనే అంశాలను బహిర్గతం చేయాల్సిన బాధ్యత ఈడికి ఉండదు. కేవలం రాజకీయంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలని ఉద్దేశంతో.. తాము చెప్పినట్టుగా దర్యాప్తు సంస్థలు పనిచేయాలని గులాబీ పార్టీ నేతలు ఒత్తిడి తెస్తుండడం విచిత్రంగా ఉందన్న వాదన వినిపిస్తోంది. ఒకవైపు సొంత పార్టీ నేతలు ఎదుర్కొంటున్న కేసుల విచారణ సమయంలో.. దర్యాప్తు సంస్థలను తప్పు పట్టిన గులాబీ నేతలు.. ఇప్పుడు ఏకంగా ఆందోళన బాట పట్టడం మాత్రం సంచలనంగా మారింది.

# వరంగల్‌లో విరిగిన గులాబీ రెక్కలు!

ఉద్యమ తెలంగాణ సమయంలో వరంగల్ కోసం గట్టిగానే ప్రయత్నాలు చేసింది గులాబీ పార్టీ. అవి వర్కౌట్ అయ్యాయి కూడా. కడియం శ్రీహరి, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి బలమైన నేతలు ఆ పార్టీలోకి వెళ్లడంతో చాలా బలంగా కనిపించింది ఆ పార్టీ. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వరంగల్ ఒక రాజకీయ కేంద్రంగా ఉండేది. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం అక్కడ సక్సెస్ అయ్యేది. కానీ ప్రస్తుతం అందుకు విరుద్ధమైన పరిస్థితి. గతం మాదిరిగా కార్యక్రమాలు జరగడం లేదు. నేతలు పెద్దగా యాక్టివ్ గా ఉండడం లేదు. పార్టీ కీలక నేతలు ఒక్కొక్కరు కాంగ్రెస్ వైపు వెళ్లిపోవడంతో.. ఇప్పుడు ఓరుగల్లులో కాంగ్రెస్ దూకుడు మీద ఉంది.

**కడియం శ్రీహరి లేకపోవడం లోటు..**

కడియం శ్రీహరి పార్టీకి గుడ్ బై చెప్పడం గులాబీ పార్టీకి పెద్ద లోటు. క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు చేపట్టే నాయకుడు వరంగల్ లో కనిపించడం లేదు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య ఉన్నారు. కానీ ఆయన అనుకున్నంత యాక్టివ్ గా లేరు. ఆయన క్యాడర్ అంతా కాంగ్రెస్లో చేరిపోయింది. మరోవైపు కొండ సురేఖ వర్గం కూడా సొంత రాజకీయం చేస్తుండడంతో గులాబీ పార్టీ పై ప్రభావం చూపుతోంది. ఎందుకంటే కొండా దంపతులు ఒకప్పుడు గులాబీ పార్టీలోనే ఉండేవారు. ఆ పార్టీని విభేదించి కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించి ఇప్పుడు సొంత రాజకీయాలు చేసుకుంటున్నారు. గులాబీ పార్టీలో ఉన్న పాత క్యాడర్ను తీసుకొచ్చి తమ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు.. దీంతో పార్టీ అంటేనే ద్వితీయ శ్రేణి నేతలు కనిపించని పరిస్థితి. ఒకప్పుడు తెలంగాణ రాజకీయాలను శాసించిన వరంగల్ గులాబీ పార్టీలో సరైన నాయకుడు లేకపోవడం పెద్ద లోటు.

**కార్పొరేషన్ ఎన్నికల్లో..**

త్వరలో వరంగల్ కార్పొరేషన్ కు ఎన్నికలు జరగనున్నాయి. ఎలా ఫేస్ చేయాలో అక్కడ తెలియడం లేదు గులాబీ పార్టీకి. పైకి త్రిముఖ పోరాటం కానీ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మధ్య గట్టి వార్ ఉంటుంది. వరంగల్ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తోంది. రేవంత్ రెడ్డి ఇమేజ్ను బాగా వినియోగించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మరోవైపు బిజెపి కూడా చాప కింద నీరులా విస్తరిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత కడియం శ్రీహరి తో పాటు ఆరూరి రమేష్ వంటి వారు పార్టీ మారిపోయారు. అప్పటినుంచి పార్టీ పూర్తిగా చేజారిపోయింది. మరోవైపు వరంగల్ కు నిత్యం బిజెపి అగ్రనేతల తాకిడి ఉంది. ఆ పార్టీలో కూడా ఒక రకమైన సందడి

# వలపు వల.. పడితే అంతే!

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ నేరగాళ్లు వేసిన ఒక పక్కా వలపు వలపు చిక్కాడు. ఏకంగా రూ.14.61 కోట్లు పోగొట్టుకున్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చరిత్రలోనే వ్యక్తిగతంగా ఒకరు ఇంత భారీ మొత్తంలో మోసపోవడం ఇదే తొలిసారి. అయితే ఈయన ఒక్కరే కాదు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది ప్రముఖులు, రాజకీయ పార్టీల నేతలు సైబర్ మోసాల బాధితుల జాబితాలో ఉన్నారు.

**సోషల్ మీడియాతోనే..**

సోషల్ మీడియా పుణ్యమా అని సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సోషల్ మీడియా అనేది కాలక్షాపానికే కాదు. కొన్నిసార్లు పాతాళానికి తొక్కేసే మోసానికి ఆయుధంగా మారుతుంది. అందుకు ఈ వైద్యుడి ఘటన నిదర్శనం. ఈ డాక్టర్ గారికి ఫేస్బుక్లో ఒక మహిళతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త కొద్ది రోజుల్లోనే మాటల కలయికగా మారింది. మరింత నమ్మకం పెంచింది. అవతలి నుంచి మాయమాటలు చెబుతున్నది ఆడ రూపంలో ఉన్న సైబర్ దొంగలు అని ఆ అమాయక డాక్టర్ గ్రహించలేకపోయారు. ఆ మహిళ ఆయనతో మాట్లాడుతూ ఆన్లైన్ ట్రేడింగ్ లో పెట్టింది పెట్టుబడికి కోట్లలో లాభాలు వస్తున్నాయని.. తాను కూడా సంపాదిస్తున్నానని నమ్మబలికింది. అయితే ఆమె



మాయలో పడిపోయిన ఆ డాక్టర్.. ఆమె చూపిన ఒక ఫ్రాడ్ ఆన్లైన్ ట్రేడింగ్ ప్లాట్ఫారంను గుడ్డిగా నమ్మాడు. ఆమె చెప్పిన మాటలు నిజమే అని నమ్మి.. మొదట్లో కొంత సొమ్ము పెట్టి చూసాడు. ఆ ట్రేడింగ్ యాప్ లో ఆయన పెట్టిన పెట్టుబడికి విపరీతమైన లాభాలు వస్తున్నట్లు గ్రాఫ్ లు చూపించారు. ఆ డిజిటల్ స్క్రీన్ పై కనిపిస్తున్న నకిలీ లాభాలను చూసి డాక్టర్కు కళ్ళు బైర్లు కమ్మాయి. ఇంత ఈజీగా డబ్బు సంపాదించవచ్చా? అని ఆశపడి.. తన దగ్గర ఉన్నది కాకుండా అప్పులు చేసి మరి వివిధ లావాదేవీల ద్వారా విడతల వారీగా.. ఏకంగా రూ.14.61 కోట్లు ఆ ఫ్రాడ్ యాప్ లో కుమ్మరించేశాడు.

**గ్రాఫ్ లాభాలు చూసి..**

తన ఖాతాలో కోట్ల రూపాయలు లాభాలు చూపిస్తుండడంతో డాక్టర్ గారు ఆశ్చర్యపోయారు. కానీ ఆ లాభాలను తన బ్యాంకు అకౌంట్ విత్ డ్రా చేసుకునే ప్రయత్నం చేసినప్పుడే అసలు మోసం బయటపడింది. డబ్బులు వెనక్కి తీసుకోవాలంటే మరింత టాక్స్ కట్టాలని.. ప్రాసెసింగ్ ఫీజు ఇవ్వాలని సైబర్ నారగాళ్లు కొత్త నాటకాలు మొదలుపెట్టారు. అప్పుడే డాక్టర్కు అసలు విషయం తెలిసి వచ్చింది. తాను మోసపోయానని గ్రహించి ఆరా తీసేసరికి ఆ కేటుగాళ్ల ఫోన్లు స్విచ్ ఆఫ్ వచ్చాయి. ఫేస్బుక్లో మాయమాటలు చెప్పిన ఆ అజ్ఞాత మహిళ జాడలేదు. పెట్టిన పెట్టుబడి అసలుకే మోసం వచ్చింది. చివరకు లబోదిబోమంటూ బాధితుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీలో బ్యూరో అధికారులను ఆశ్రయించాడు.

**చదువుకున్న వారే బాధితులు..**

సైబర్ మోసాలకు బాధితులు అవుతోంది ఎక్కువగా చదువుకున్నవారే. ఆపై విద్యాధికులే. అటువంటి వారిని ఎంచుకొని మరి బురిడీ కొట్టిస్తున్నారు. సమాజంలో తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించాలని ఆశపడే వారే ఎక్కువగా బాధితులుగా మిగులుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గత ఆరు నెలల కాలంలో మూడు వేలకు పైగా సైబర్ మోసాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇలా మోసాలు పెరుగుతున్నా.. రోజురోజుకు బాధితుల సంఖ్య తగ్గకపోవడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.

# సీఐ ఖాజా అలీది గుండెపోటు కాదా?

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** విజయవాడ లో నున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజా అలీ హఠాన్మరణంలో కొత్తకోణం. సచివాలయ ఉద్యోగుల ఆందోళన కార్యక్రమాల బందోబస్తుకు హాజరయ్యారు ఖాజా అలీ. తొలుత సాధారణ గుండెపోటుగా భావించినప్పటికీ.. ఘటన సమయంలో క్షేత్రస్థాయిలో చోటు చేసుకున్న పరిణామాలపై.. తోటి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు దీనిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న ఒక సీనియర్ పోలీస్ అధికారి.. హఠాత్తుగా ప్రాణాలు కోల్పోవడం వెనుక నిరసనకారులతోపులాట ఉందన్న కోణం వెలుగులోకి వచ్చింది. అందుకే పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది.

**కానిస్టేబుల్ చెబుతోంది అదే..:** ఘటన జరిగిన సమయంలో సీఐ ఆలీతోపాటు బందోబస్తు విధుల్లో ఉన్నారు కానిస్టేబుల్ సుధాకర్. ఆయన ఈ ఘటనపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దిగ్భ్రాంతికర అంశాలను వెల్లడించారు. సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన సందర్భంగా శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్న క్రమంలో.. తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుందని ఆయన పేర్కొన్నారు. నిరసన కారులు ఒక్కసారిగా భారి కేడ్లను తోసుకుంటూ.. పోలీసులను నెట్టుకుంటూ ముందుకు దూసుకు రావడంతో.. ఆ పెనుగులాటలో సీఐ అలీ కిందకు పడిపోయారని తెలిపారు. విధుల్లో భాగంగా గుంపును నిలువరించే ప్రయత్నంలో ఆయనపై తీవ్ర ఒత్తిడి పడిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**ప్రత్యక్ష సాక్షుల కథనం..:** మరోవైపు ప్రత్యక్ష సాక్షులు కూడా ఈ విషయాన్ని చెబుతున్నారు. తోపులాట తర్వాత కింద పడిపోయిన సిఐ అలీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారని.. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బందులు పడ్డారని చెబుతున్నారు. ఆందోళనకారుల తీవ్ర ఒత్తిడి, ఆకస్మిక తోపులాట కారణంగానే ఆయన శ్వాస ఆడక.. తీవ్రమైన గుండెపోటుకు గురై కుప్పకూలిపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన తోటి అధికారులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ.. మార్గమధ్యంలో చనిపోయారు.

**చాలా సీరియస్ గా పోలీసులు..**

అయితే ఇప్పుడు కానిస్టేబుల్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకంపనలు రేపుతోంది. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్, వీడియో విజువల్స్, సోషల్ మీడియా వీడియోలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిరసన సమయంలో కావాలని తోపులాటకు దిగారా? లేకుంటే విధులకు ఆటంకం కలిగిస్తూ పోలీసులపై భౌతిక దాడికి ప్రయత్నించారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత.. నిరసనకారుల నిర్లక్ష్యం లేదా హింసాత్మక వైఖరి రుజువైతే.. బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# జనసేనలోకి వంగవీటి!

జనసేన గూటికి వెళ్తారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. కొద్దిరోజుల కిందట డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ప్రత్యేకంగా కలిశారు వంగవీటి రాధాకృష్ణ. తాజాగా చిరంజీవి యువత జాతీయ అధ్యక్షుడు స్వామి నాయుడు సైతం కీలక హింట్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్, వంగవీటి రాధాకృష్ణ కలిసి పనిచేస్తే సూపర్ అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. దీంతో వంగవీటి రాధాకృష్ణ జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం అయినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల సీట్ల సర్దుబాటులో భాగంగా.. తెలుగుదేశం పార్టీలో ఉంటే సమీకరణలు కుదరవని.. అందుకే రాధాకృష్ణను జనసేనలోకి పంపించి కీలకమైన విజయవాడ మేయర్ పదవి కట్టబెడతారన్నది పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రధాన ప్రచారం.

**కీలక పదవి ఖాయం..**

ప్రస్తుత తెలుగుదేశం పార్టీలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆయనకు తప్పకుండా రాజ్యసభ సభ్యుడిగా కానీ.. ఎమ్మెల్సీగా కానీ అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతూ వచ్చింది. కానీ ఆ పదవుల ఎంపిక సమయంలో చివరి వరకు ఆయన పేరు వినిపిస్తూనే ఉంది. కానీ ఛాన్స్ మాత్రం దక్కలేదు. అయితే ఎక్కడ రాధాకృష్ణ అసంతృప్తి స్వరం వినిపించలేదు. పైగా సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ తో మంచి అనుబంధం కొనసాగిస్తూ వచ్చారు. ఇంతలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ప్రధానంగా విజయవాడ మేయర్ పదవి కోసం రాధాకృష్ణ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే రాధాకృష్ణ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిశారు. అయితే విజయవాడ మేయర్ సీటును జనసేన కోరుకుంటుందని.. సమీకరణల్లో భాగంగా రాధాకృష్ణను జనసేనలోకి పంపించి కూటమి అభ్యర్థిగా బరిలో దించుతారని పొలిటికల్ వర్గాల్లో ఒక టాక్ నడుస్తోంది. సరిగ్గా అటువంటి సమయంలోనే అఖిలభారత చిరంజీవి యువత అధ్యక్షుడు స్వామి నాయుడు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. త్వరలో పవన్ కళ్యాణ్ తో వంగవీటి రాధాకృష్ణ పనిచేయబోతున్నారన్న సంకేతాలు ఇచ్చారు.


**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన వంగవీటి రాధాకృష్ణ 2004లో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. వైసిపి ఆవిర్భావంతో ఆ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2019 ఎన్నికల్లో ఆశించిన సీటు దక్కకపోవడంతో వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరారు. టిడిపి ఓటమి చవిచూసింది కానీ ఆ పార్టీని వీడలేదు రాధాకృష్ణ. అందుకే మొన్నటి ఎన్నికల్లో ప్రచారం కూడా చేశారు. టిడిపి కూటమి గెలిచేసరికి రాధాకృష్ణకు పదవి ఖాయమన్న ప్రచారం జరిగింది. అయితే రెండేళ్లు దాటుతున్న రాధాకు ఎటువంటి పదవి లేదు. ఇప్పుడు మేయర్ పదవి కోసం ఆయన పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

**క్యాబినెట్ పదవి..**

రాష్ట్ర రాజకీయాలకు గుండెకాయ లాంటిది విజయవాడ. పైగా అమరావతి రాజధానికి చెంతనే ఉంటుంది కాబట్టి అక్కడి రాజకీయాల్లో ముద్ర వేయాలని నేతలు ప్రయత్నిస్తుంటారు. అయితే ఇప్పటివరకు ఎమ్మెల్సీగా, రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేశారు రాధాకృష్ణ. కానీ మేయర్ పదవి అనేది క్యాబినెట్ హోదాతో కూడుకున్నది. అయిదారు నియోజకవర్గాల్లో విస్తరించి ఉంటుంది విజయవాడ నగరపాలక సంస్థ. విజయవాడ పొలిటికల్ గ్రిప్ మొత్తం మేయర్ పదవిలో ఉంటుంది. అందుకే వంగవీటి రాధాకృష్ణను జనసేనలోకి రప్పించి మేయర్ పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# రుషికొండ భవనాలను ఏం చేద్దాం?!



మంత్రి కందుల దుర్గేష్. త్వరలో రుషికొండ భవనాల వినియోగం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు ఒక నిర్ణయం ఖాయమని తేల్చి చెప్పారు. జగన్మోహన్ రెడ్డి నియంత పాలన, ప్రభుత్వ సొమ్ము దోపిడీ వంటి వాటితో నిర్మించిన భవనాల వినియోగ విషయంలో ఒకటికి రెండుసార్లు కూటమి ప్రభుత్వం ఆలోచన చేసుకుంటుందని చెప్పుకొచ్చారు. వాస్తవానికి గత రెండేళ్లుగా ఈ భవనాల విషయంలో తర్జనభర్జన సాగుతోంది. కానీ కూటమి ప్రభుత్వం ఏ నిర్ణయం కూడా తీసుకోలేకపోతోంది. దీనిపై రకరకాల చర్చ నడుస్తోంది.

**సాగరనగరంలో ల్యాండ్ మార్క్..**

విశాఖలో రిషికొండ అనేది ఒక ల్యాండ్ మార్క్. పర్యాటకంగా చూడ చక్కని ప్రదేశం. అప్పట్లో ఋషికొండ భవనాలపై హరిత రిసార్ట్స్ ఉండేవి. వైసిపి ప్రభుత్వ హయాంలో వాటిని కూల్చేశారు. 9.8 ఎకరాల విస్తీర్ణంలో 450 కోట్ల రూపాయలతో భారీ భవంతులను నిర్మించారు. కానీ ఏ అవసరం కోసం నిర్మించారు మాత్రం చెప్పలేదు. విశాఖను పాలన రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో.. మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే జగన్ అక్కడ నుంచి పాలన సాగించేవారు అనేది బహిరంగ రహస్యం. అయితే ఈ భవనాల నిర్మాణం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. ఆ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కూడా ఆ పాపం వెంటాడింది.

**నిబంధనలకు విరుద్ధం..**

వాస్తవానికి రుషికొండపై భవనాల నిర్మాణ విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ భూమి కోస్తా నియంత్రణ మండలి పరిధిలో ఉండడంతో.. నిర్మాణాలకు ఢిల్లీలోని కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలి. వాస్తవానికి హరిత రిసార్ట్స్ నిర్మించిన సమయంలో 4.5 ఎకరాలకి అనుమతి లభించింది. ఆ రిసార్ట్స్ ను మాత్రమే కులగొట్టి అదే స్థలంలో పర్యాటకుల కోసం భవనాలు నిర్మిస్తున్నామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ మొత్తం కొండను భారీగా చెక్కేసి.. 9.8 ఎకరాల్లో నాలుగు బ్లాక్లో భవనాలను నిర్మించారు. కనీసం ఎందుకు నిర్మిస్తున్నారో చెప్పలేదు. పైగా ఆ నిర్మాణాల చుట్టూ గ్రీన్ మ్యాట్ వేసి అటువైపు ఎవరిని రాణించేవారు కాదు. అప్పట్లో దీనిపై అనేక రకాల విమర్శలు వచ్చాయి. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం మారిపోయి కూటమి ప్రభుత్వం రావడంతో అత్యధిక నిర్మాణ పనులు బయటపడ్డాయి.

**క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సులు..**

గతంలో సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ రుషికొండ భవనాలను పరిశీలించారు. వెనువెంటనే ప్రత్యామ్నాయ వినియోగం కోసం వాడుకోవాలని భావించారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా జరిగాయి. ఆతిథ్యరంగంలో తాజ్, ఫెమా, వరుణ్ వంటి గ్రూపులు భవనాలను లీజుకు తీసుకునేందుకు ముందుకు వచ్చాయి. అయితే తాము సూచించిన కొన్ని మార్పులు చేస్తే తీసుకుంటామని మెలిక పెట్టాయి. దీంతో ప్రభుత్వం ముగ్గురు మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ పలుమార్లు భవనాన్ని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఒక విధంగా రుషికొండ ప్యాలెస్ ను లీజుకు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. చివరకు మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఢిల్లీకి ఆ ఆరుగురి పేర్లు!

పోటీ ఉంది. అయితే అభ్యర్థులను వడబోసిన రాష్ట్ర నాయకత్వం ఆరుగురి పేర్లను అధిష్టానానికి నివేదించినట్లు తెలుస్తోంది. అందులో ఎవరి పేరు ఫైనల్ అవుతుందో అన్న ఉత్కంఠ కొనసాగుతోంది.

**వచ్చే ఏడాది ఖాళీ..**

వచ్చే ఏడాది మార్చిలో నల్గొండ- వరంగల్- ఖమ్మం... హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. వాటికి సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అయింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కూడా పూర్తయింది. ఆ బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దామోదర్ రాజనర్సింహకు అప్పగించారు. వీరు సామాజిక, స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున.. మొత్తం ఆరుగురు పేర్లు ఫైనల్ చేసి రాష్ట్ర నాయకత్వానికి అందించారు. టిపిసిసి ద్వారా ఏఐసీసీకి ఇప్పటికే ఆ జాబితా వెళ్లినట్లు తెలిసింది. దాదాపు పదిమందికి పైగా ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేయగా.. ఇప్పుడు మాత్రం రెండు స్థానాలకు 6 పేర్లతో జాబితాను పంపించినట్లు తెలుస్తోంది.

**వీరి పేర్లతో సిఫారసు..**

నల్గొండ- వరంగల్- ఖమ్మం స్థానానికి సర్వోత్తమ్ రెడ్డి, పీవీ శ్రీనివాస్, చనగాని దయాకర్ పేర్లు సిఫారసు చేశారు. మరోవైపు హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ స్థానానికి మన్నె జీవన్ రెడ్డి, సామా రామ్మోహన్ రెడ్డి, గౌరీ సతీష్ పేర్లు సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు సీఎం రేవంత్ ఢిల్లీలో సిడబ్ల్యుసి సమావేశానికి హాజరవుతున్నారు. పనిలో పనిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి అభ్యర్థులను ఫైనలైజ్ చేసే అవకాశం ఉంది. అయితే చివరి నిమిషంలో కొత్త వారి పేర్లు వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. అన్ని రకాల సామాజిక సమీకరణలు, స్థానిక పరిస్థితులు పరిగణలో తీసుకొని అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉంది. చూడాలి చివరకు ఏం జరుగుతుందో..






# క్రషర్ నిలిపివేయాలంటూ గ్రామస్తుల ఆందోళన

**8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష..**

**ప్రజాభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్**

**అధికారులు స్పందించకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తాం..**





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** అమనగల్లు మండలం ఆకుతోటపల్లి పరిధిలోని 302, 304 సర్వే నంబర్లలో కొనసాగుతున్న మైనింగ్, క్రషర్ కార్యకలాపాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆమనగల్లు తాసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా క్రషర్ కార్యకలాపాలు కొనసాగించడం సరికాదని శ్రీపాతి శశిధర్‌రెడ్డి అన్నారు. గ్రామ ప్రజల జీవనం, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావం చూపే అంశంలో అధికారులు ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో శ్రీపాతి శశిధర్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఫహీం ఖాద్రికి వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో 8వ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీపాతి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్, క్రషర్ కార్యకలాపాల కారణంగా గ్రామ ప్రజల జీవన విధానంతో పాటు పర్యావరణంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. దుమ్ము, శబ్ద కాలుష్యం, వ్యవసాయ భూములు, పంటలు, పశువులపై ప్రభావం వంటి అంశాలపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజల అభ్యంతరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు..అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని, గ్రామస్తుల అభ్యంతరాలపై స్పందించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా క్రషర్ పనులను నిలిపివేసి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. గ్రామస్తుల ఆందోళనను అధికారులు సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం గ్రామం నుంచి మండలానికి వచ్చాము.. అవసరమైతే జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్తామని హెచ్చరించారు.. అధికారులు అధికారులు స్పందించి స్పష్టమైన హామీని ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కంబాలపల్లి విజయ్‌చందర్, కంబాలపల్లి బాలు, కంబాలపల్లి రాజరత్నం, ఊరడి శేఖర్, పెరుమళ్ల వెంకటయ్య, కంబాలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ న్యాలపట్ల నరేందర్‌రెడ్డి, గురిగల్ల రూఫుస్, నోబెల్, కంబాలపల్లి ప్రమోద్‌కుమార్, కంబాలపల్లి రాంచందయ్య, కంబాలపల్లి అనిల్‌కుమార్, కంబాలపల్లి శ్రీను, కంబాలపల్లి పార్వతాలు, ఊరడి బలరాం, వల్లపుదాసు వీరేష్‌గౌడ్, వల్లపుదాసు తిరుపయ్యగౌడ్, వోటికోట కృష్ణ, షేక్ సాజిద్, దొడ్డమోని కృషయ్య, ప్రవీణ్, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు.



## సామాజిక సాంస్కృతిక పోరాటాలు విస్తృతంగా చేపట్టాలి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ మరియు ప్రజా సంఘాలఆధ్వర్యంలో గుర్రం జాషువా 131 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావుకెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహరుబి వి కే మేనేజర్ వై శ్రీనివాసరావు జాషువా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంకుఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పా పిట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నున్న నాగేశ్వరరావు నందిపాటి మనోహర్ ఇరువురు మాట్లాడుతూగుర్రం జాషువా స్ఫూర్తితో ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద భావజాలాలకు వ్యతిరేకంగా సాంస్కృతిక సామాజిక పోరాటాలను విస్తృతంగా చేపట్టాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎస్ కే సైదులు భాయ్ చెరుకుపల్లి వీరభద్రం జి శాంతయ్య ప్రజాసంఘాల నాయకులు బి మధు, వి.సదానందం జే వెంకన్న బాబు భారతమ్మ పగడాల నాగేశ్వరావు ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌ను కలిసిన ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి నియోజకవర్గంలో బాకీ కార్డుల కార్యక్రమం విజయవంతంపై కేటీఆర్ అభినందనలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు ను రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ తో ఉప్పల వెంకటేష్ పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాకీ కార్డుల కార్యక్రమం గురించి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో ఉప్పల వెంకటేష్ చూపిన చొరవను ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించినట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని కేటీఆర్ ప్రశంసించినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో కార్యకర్తలు, నాయకులను కలుపుకుని ముందుకు సాగడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. పార్టీ అధినాయకత్వం సూచనలు, ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, పార్టీ శ్రేణులతో కలిసి సామాజిక కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్--ఉప్పల వెంకటేష్ మధ్య జరిగిన భేటీకి సంబంధించిన విషయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా చర్చించుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై కూడా ఈ భేటీలో చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# కబడ్డీలో అదరగొట్టిన అభ్యాస్ హైస్కూల్ విద్యార్థులు

**మూడు విభాగాల్లో అద్భుత ప్రతిభ...ఓవరాల్ గేమ్ ఛాంపియన్‌షిప్ కప్ సొంతం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని అభ్యాస్ హైస్కూల్ విద్యార్థులు కబడ్డీలో తమ సత్తా చాటారు. సెప్టెంబర్ 27న హెచ్‌ఎంటి గ్రౌండ్స్‌లో నిర్వహించిన పహిల్వాన్ క్లబ్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ 2026--27లో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. అండర్--12 బాలికల విభాగంలో ప్రథమ స్థానం, అండర్--16 బాలుర విభాగంలో ప్రథమ స్థానం, అండర్--16 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు ఘన విజయాన్ని అందించారు. విద్యార్థుల సమిష్టి కృషి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, అద్భుతమైన ఆటతీరు అభినందనీయంగా నిలిచాయి. మూడు విభాగాల్లో కనబరిచిన సమగ్ర ప్రతిభకు గుర్తింపుగా అభ్యాస్ హైస్కూల్‌కు “ఓవరాల్ గేమ్ ఛాంపియన్‌షిప్ కప్” లభించింది. ఈ విజయం పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభకు నిదర్శనంగా నిలవడంతో పాటు, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కోచ్‌ల ప్రోత్సాహానికి ప్రతిఫలంగా నిలిచింది. విజేత విద్యార్థులను, కోచ్‌లను, ఉపాధ్యాయులను అభ్యాస్ హైస్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆకస్మిక తనిఖీలు చెయ్యాలి

**విద్యార్థుల భద్రత, ఆహారం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28: రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆరోగ్యం, భద్రత కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి విద్యాశాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, ఆహార పదార్థాల నిల్వ, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్యం, ఉపాధ్యాయులు--విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిశీలిస్తూ, విద్యాసంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, తీసుకున్న చర్యలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫారాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసిన ఉద్యమకారులకు ధన్యవాదాలు

**ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు-శీలం స్వామి**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఆయన కోరారు.

## రామప్పలో అక్టోపస్ పోలీసుల మాక్ డ్రిల్



**వెంకటాపూర్ (రామప్ప, క్రైమ్ మిర్రర్ :** ఉగ్రవాదులు, తీవ్రవాదులు, సంఘవిద్రోహశక్తులు వస్తే ఎలా ఎదుర్కోవాలని ఉద్దేశంతో మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రమైన రామప్ప దేవాలయం లో వెంకటాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చల్ల రాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పేరుందిన రామప్ప దేవాలయాన్ని ఉగ్రవాదులు కానీ తీవ్రవాదులు, దూరీనప్పుడు దేవాలయాన్ని మనం ఎలా కాపాడుకోవాలో, వాళ్లను మనం ఎలా ఎదుర్కోవాలో తెలియజేయడం కోసం ఆక్టోపస్ బలగాలతో పాటు, జిల్లా సాహిత బలగాలు అవగాహన కల్పించారని ఎస్సై తెలిపారు. కాకతీయులు నిర్మించిన పురాతన కట్టడాలను ప్రజల సహకారంతో మనం కాపాడుకోవాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో అక్టోపస్ బలగాలతో పాటు, జిల్లా సాహిత బలగాలు, వెంకటాపూర్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, పురావస్తు, టూరిస్ట్, దేవదాయ, శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూను దక్కించుకున్న అనుకిరణ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28:** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు మంజునాథ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి లడ్డూని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చామ అనుకిరణ్‌రెడ్డి రూ.1,22,222 (లక్ష ఇరవై రెండు వేల రెండువందల ఇరవై రెండు రూపాయలకు) దక్కించుకున్నారు. మంజునాథ యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విశేష పూజలందుకున్న వినాయకుడి దగ్గర లడ్డూ వేలం కోలాహలంగా జరిగింది. పండగ వాతావరణంలో హోరాహోరీగా జరిగిన వేలంలో లడ్డూను అనుకిరణ్ రెడ్డి చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్ షాప్ విజయవంతం











**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ ఆదర్శ మోడల్ స్కూల్ నాంపల్లిలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆధ్వర్యంలో, సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను పరిచయం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 42 బాలికలు, 28బాలురు ఉన్నారు. విద్యార్థులకు రోబోటిక్స్ యొక్క ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ పార్ట్స్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. విద్యార్థులు స్వయంగా సర్క్యూట్లు రూపొందించడం, రోబోటిక్ మోడళ్లను నిర్మించడం, వివిధ ప్రాక్టికల్ యాక్టివిటీల్లో పాల్గొనడం ద్వారా సాంకేతిక తమ నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, జట్టు భావన సాంకేతిక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించింది. అలాగే రాబోయే రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఇన్నోవేషన్ మేళ్ళ గురించి వివరంగా తెలియజేసి, వివిధ ఇన్నోవేషన్ చాలెంజ్ లలో పాల్గొనేలా ప్రోత్సహించారు. వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఆఫ్ అందజేయగా, పాఠశాలలో రోబోటిక్స్ కార్యకలాపాలు నిరంతరం కొనసాగేందుకు రోబోటిక్స్ ప్రాక్టీస్ కిట్‌ను పాఠశాల యాజమాన్యానికి, అలాగే రోబోటిక్స్ క్లబ్ సభ్యులందరికీ ఎస్ ఎన్ టి ఎల్స్ ఆఫ్ రోబోటిక్స్ డ ఏ ఐ హ్యాండౌట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన జెడ్ ఈ ఐ ఎస్ ఎస్ కు సోహం ఆర్ ఐ ఏ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, విద్యార్థులు అంకితభావంతో శిక్షణ అందించిన ఆర్ ఐ ఏ ట్రైనర్లకు వారి సహకారం, ఉత్సాహం, కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహదేవ్ కొమర గిరి స్థాపించిన సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఒక స్వచ్ఛంద సంస్థ. విద్యార్థుల్లో టెక్నాలజీపై ఆసక్తిని పెంపొందించడం, కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం. సంస్థకు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ కార్యక్రమం ఇప్పటికే తెలంగాణలోని అన్ని 33 జిల్లాలకు చేరుకుని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ విద్యను అందిస్తోంది. అకాడమీ ఆధ్వర్యంలో సోహం లీడర్ షిప్ ప్రోగ్రామ్ (ఎస్ ఎల్ పి), సోహం యోగా, సోహం సుస్వర వంటి కార్యక్రమాలు కూడా కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలే యువతకు మార్గదర్శకం



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** చౌటుప్పల మండలం పంతంగి గ్రామంలోని అక్షర ట్యూషన్ కేంద్రంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్ర నిర్వాహకులు మాట్లాడుతూ.. భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు, చూపిన ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ బర్మా నాగరాణి, కో ఆర్డినేటర్ చినుకని యువరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మూసాపేట్‌లో ఘనంగా షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు

**భగత్ సింగ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి...మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్):** షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా బీజేపీ మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు పండుగ జానకి ఆధ్వర్యంలో మూసాపేట్‌లోని హనుమాన్ చౌక్ వద్ద భగత్ సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ హాజరై భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడిచెర్ల మహేందర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుడు షహీద్ భగత్ సింగ్ అని కొనియాడారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు శైలేష్, మల్లేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, సీనియర్ నాయకులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గిరి, రవి గౌడ్, ప్రశాంత్, కృష్ణ, స్వామి, రాజేశ్వరి, రాధ, శ్రవణ్, బాలమణి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని షహీద్ భగత్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# క్లస్టర్ సి పోలీస్ క్రీడా పండుగ ప్రారంభం







**ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 క్లస్టర్--సి ఘనంగా ప్రారంభం**

**బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ పోటీలకు డైరెక్టర్ అభిలాష బిస్త్ శ్రీకారం**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పోలీసు శాఖలో క్రీడాస్ఫూర్తిని, శారీరక దృఢత్వాన్ని, ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో భాగంగా క్లస్టర్--సి(బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్) పోటీలు సోమవారం ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు అకాడమీ క్రీడా భవన్ వేదికగా నిలిచింది. లాన్ టెన్నిస్ పోటీలు వట్టినాగులపల్లి వేదికగా నిర్వహిస్తున్నారు. అకాడమీ క్రీడా భవన్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ప్రారంభించారు. క్రీడాకారులను ఉత్సాహపరిచి, పోటీల్లో క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె ఆకాంక్షించారు. పోలీస్ విధుల్లో నిరంతరం ఒత్తిడితో పని చేసే సిబ్బందికి క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఆత్మవిశ్వాసాన్ని, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంతో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

**కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు 700 మందికి పైగా పోలీస్ క్రీడాకారులు...**

క్లస్టర్--సి పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల నుంచి కానిస్టేబుల్ స్థాయి నుంచి ఐపీఎస్ అధికారుల వరకు 700 మందికి పైగా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వివిధ ర్యాంకులకు చెందిన అధికారులు ఒకే వేదికపై క్రీడాకారులుగా పాల్గొన దం ఈ క్రీడా పోటీల ప్రత్యేకతగా నిలిచింది. తెలంగాణ స్పోర్ట్స్ ఐజీ డాక్టర్ గజారావు భూపాల్ పర్యవేక్షణలో స్పోర్ట్స్ డీఎస్పీ డాక్టర్ ఎన్.వి.వెంకటేశ్వర్లు సమన్వయంతో వివిధ క్రీడలకు సంబంధించిన డ్రాలు, ప్లేయర్ల జాబితా తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతాం

**ఓటర్ల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాల్లో మరింత పారదర్శకత ఉండాలి**

**అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం స్వతంత్రత, విశ్వసనీయత, సంస్థాగత సమగ్రతను పరిరక్షించాలనే డిమాండ్‌తో, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చెప్పినట్లుగా ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టే విధంగా ఎన్నికల సంఘం వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాల్లో మరింత పారదర్శకత ఉండాలని అన్నారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను, ఓటర్ల హక్కులను కాపాడాల్సిన ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు తలెత్తేలా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పర్‌పల్లి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్

**హ్యాపీ హోమ్స్ సమీపంలో కత్తితో దాడి..**

**నిందితుల నుంచి ఆయుధాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం**





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఉప్పర్‌పల్లి హ్యాపీ హోమ్స్ సమీపంలో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 24న సాయంత్రం సమయంలో ఉప్పర్‌పల్లి హ్యాపీ హోమ్స్‌లోని టవర్ నంబర్ 4 ఎదురుగా, పిల్లర్ నంబర్ 185 సమీపంలోని షమ్స్ టైలర్ షాప్ వద్ద మహ్మద్ నసీరుద్దీన్ అహ్మద్ ఖాన్ అలియాస్ వసీం (34)పై గతంలో ఉన్న వివాదాల నేపథ్యంలో నిందితులు కత్తి, ఇతర వస్తువులతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వసీంను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 28న ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో మహ్మద్ ఇలియాస్ (28), మహ్మద్ షోయబ్ అలియాస్ సోహెబ్ (22), షేక్ సుల్తాన్ (23) ఉన్నారు. వీరిలో ఇలియాస్‌పై గతంలో ఒక కేసు, షోయబ్‌పై ఐదు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నేరానికి ఉపయోగించినట్లు అనుమానిస్తున్న కత్తి, మెటల్ నకిల్, ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్‌తో పాటు రక్తపు మరకలు ఉన్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఉన్న వివాదాల నేపథ్యంలో నిందితులు కుట్ర పన్ని ఈ ఘటనకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని రాజేంద్రనగర్ డివిజన్ ఏసీపీ టి. శ్రీనివాస్ తెలిపారు.

# సర్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్):** కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టెలి కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన ఆదేశాల మేరకు, సోమవారం ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తన కార్యాలయంలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై 5 బూత్ ల ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారిలో కేవలం 30% మంది మాత్రమే సంబంధిత పత్రాలు సబ్మిట్ చేసి ఓటు హక్కును నమోదు చేసుకున్నారని, మిగతా వారు స్పందించడం లేదని తెలిపారు. దీనివల్ల రాబోయే కాలంలో ఎన్నికలు వచ్చినప్పుడు గానీ, ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా గానీ ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా క్షేత్ర స్థాయిలో బి ఎల్ ఓ లతో కలిసి మన పార్టీ బి ఎల్ ఏ లు సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చేలా చూడాలని బూత్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ సమావేశంలో 5 బూత్‌ల ఇన్‌చార్జ్‌లు, డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, సుదర్శన్ రెడ్డి, దేవిడ్, సాంబశివరెడ్డి, నగేష్, అఫ్జల్, కృష్ణకుమారి, జావేద్ తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయం, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# వాటర్ ఫిల్టర్‌ల నీటి వృథాపై కఠిన చర్యలు

### ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### నీటిని వృధా చేయడం వల్ల భూగర్భ జలాల పరిరక్షణకు విఘాతం కలుగుతుంది

### భవిష్యత్తులో నీటి కొరత రాకుండా అధికారులు వాటర్ పంటపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేసిన సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** నగర పరిధిలో అనుమతులు లేకుండా నీటి వ్యాపారం నిర్వహిస్తూ, వాటర్ ఫిల్టర్ ప్లాంట్ల నుంచి వెలువడుతున్న వ్యర్థజలాలను విచ్చలవిడిగా రోడ్లపై, డ్రైనేజీలు, ఓపెన్ నాలాల్లోకి వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌కు సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్, గోపాల్‌రెడ్డి, విఐపీ మల్లేష్ వినతిపత్రం సమర్పించారు. వాటర్ ఫిల్టర్ ప్రక్రియలో వృథాగా వెలువడే నీటిని బయటకు వదలకుండా ప్రతి ఫిల్టర్ యజమాని తమ ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి, వ్యర్థజలాలను అందులోకి మళ్లించేలా నిబంధనలు విధించాలని కోరారు. నీటిని శుద్ధి చేసి



వ్యాపారం చేస్తున్న ఫిల్టర్ యజమానులు, శుద్ధి ప్రక్రియలో వెలువడే నీటిని బాధ్యత లేకుండా రోడ్లపై, డ్రైనేజీల్లోకి వదలడం వల్ల నీటి వృథాతో పాటు పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించాల్సిన సమయంలో ఇలాంటి నీటిని వృథా చేయడం వల్ల భూగర్భ జలాల పరిరక్షణకు విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి వ్యాపారం నిర్వహిస్తున్న ఫిల్టర్ కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తూ నీటిని బయటకు వదులుతున్న ఫిల్టర్ కేంద్రాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధించాలని అధికారులను కోరారు. ప్రతి వాటర్ ఫిల్టర్ కేంద్రంలో ఇంకుడు గుంత తప్పనిసరి చేసి, నీటి వృథాకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో నీటి కొరత తీవ్ర రూపం దాల్చకుండా ఇప్పటి నుంచే అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.



## భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు మేమంటోలు అందజేత

### ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలి విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి కమిటీ అద్యక్షులు భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి నాగిరెడ్డి కమిటీ సభ్యులకు మోటంటోలు అందచేసి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. కమిటీ ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, బాబు, నరేష్ కుమార్, మధు, నాగేందర్ వెంకటేష్యాదవ్, లలిత యాదవ్, అపర్ణ చౌదరి, డేవిడ్, మూర్తి, బిక్షపతి గౌడ్, సత్యనారాయణ, రాంబాబు, వెంకటేష్, సంతోష్, కవిత తో పాటు స్తానిక కూకట్ పల్లి నాయకులు కొండారెడ్డి, వేణు, సతీష్ రెడ్డి, సంజీవ రావు లు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వాయి స్రవంతి రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల కృష్ణారెడ్డి దినకర్మలో బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి పాల్గొని కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.గ్రామ సర్పంచ్ సైదామ్మ సైదులు,ఉపసర్పంచ్ జిట్టగొని అరుంధతి మల్లేష్ యాదవ్,మేకల శ్రీనివాస్ రెడ్డి ,పాల్వాయి వెంకట్ రెడ్డి, సురిగి లింగస్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు శివార్ల వెంకన్న, పాల్గొన్నారు.

## ట్యాక్సీ డ్రైవర్‌పై మహిళ ఫిర్యాదు.. రూ.60 వేల నగదు మాయం

### కోత్వాల్‌గూడ సర్వీస్ రోడ్డుపై ఘటన..

### కేసు నమోదు చేసిన ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ట్యాక్సీలో ప్రయాణిస్తున్న మహిళ నుంచి రూ.60 వేల నగదు మాయం కావడంతో పాటు తనపై దాడికి యత్నించాడంటూ ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటన శంషాబాద్ పరిధిలోని కోత్వాల్‌గూడ సర్వీస్ రోడ్డుపై చోటుచేసుకున్నట్లు ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన నైనీ నందిని (38) కిరాణా దుకాణం నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 26న సాయంత్రం 6 గంటల సమయంలో జడ్చర్లలో ట్యాక్సీ ఎక్కి హైదరాబాద్‌కు బయలుదేరింది. తన వెంట రూ.60 వేల నగదు ఉన్న కవర్‌ను తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. శంషాబాద్‌కు చేరుకున్న అనంతరం ట్యాక్సీ డ్రైవర్ గచ్చిబౌలికి వెళ్లాలని సూచించడంతో అదనంగా రూ.50 చెల్లించేందుకు ఆమె అంగీకరించినట్లు తెలిపింది. అనంతరం తుండుపల్లి టోల్‌గేట్ దాటి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోకి వచ్చిన తర్వాత డ్రైవర్ మెడిప్లస్ మెడికల్ షాప్ వద్ద వాహనాన్ని ఆపి మందులు తీసుకునేందుకు లోపలికి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తర్వాత రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో కోత్వాల్‌గూడ సర్వీస్ రోడ్డు సమీపంలో ట్యాక్సీని ఆపిన డ్రైవర్ తనను చేతులతో పట్టుకునేందుకు ప్రయత్నించాడని, దీంతో తాను గట్టిగా కేకలు వేయడంతో అతడు అక్కడి నుంచి పారిపోయినట్లు మహిళ తెలిపింది. ట్యాక్సీలో తన రూ.60 వేల నగదు ఉన్నట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. డ్రైవర్‌ను మళ్లీ చూస్తే గుర్తుపట్టగలనని నందిని పోలీసులకు తెలిపింది. తన ఫిర్యాదు ఆధారంగా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తును ఎస్ఐ హెచ్. కిషన్‌జీకి అప్పగించినట్లు డీఐ జి. పవన్ కుమార్ తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలు, ట్యాక్సీ డ్రైవర్ కదలికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు అనంతరం చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు.

## కందుకూరులో కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

### ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు..

### సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీరుపై కాంగ్రెస్ నేతల నిరసన

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కందుకూరులో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. జ్ఞానేశ్ కుమార్ ప్రస్తుతం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఉన్నారు. కందుకూరు





లోని సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల దుస్తులు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు సంబంధించిన అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. తెలంగాణలో సెప్టెంబర్ 28న జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని టీపీసీసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ హాజరై మాట్లాడారు. ఓటు హక్కు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు. ర్యాలీలో శంషాబాద్ 118వ డివిజన్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, కొత్వాల్‌గూడ 119వ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, శంషాబాద్ మండల అధ్యక్షుడు మహేందర్, పాలమకుల్ సర్పంచ్ కోటేష్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, సామ ఇంద్రపాల్ రెడ్డి, ప్రవీణ్, కృష్ణారెడ్డి, బి. శ్రీరామ్, పడమటి శ్రీధర్ రెడ్డి, గౌస్ బాయ్, దుర్గేష్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు రుక్మరాజ్, ఉమామహేష్, ప్రభాకర్ యాదవ్, డి. యాదగిరి ఇలియాస్‌తో పాటు ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాటర్‌మెన్‌లను హెచ్ఎండబ్ల్యూఎస్‌కు బదిలీ చేయొద్దు

### ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌కు శంషాబాద్ వాటర్‌మెన్‌ల వినతి

### 20--26 ఏళ్లుగా సేవలు.. ఇప్పటికీ పర్మినెంట్ గుర్తింపు లేదని ఆవేదన



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ పరిధిలో జీహెచ్ఎంసీ తరపున విధులు నిర్వహిస్తున్న వాటర్‌మెన్‌లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమను హెచ్ఎండబ్ల్యూఎస్‌కు బదిలీ చేయకుండా జీహెచ్ఎంసీ పరిధిలోనే కొనసాగించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా వాటర్‌మెన్‌లు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా, అనంతరం జీహెచ్ఎంసీలో విలీనమైనప్పటి నుంచి తాము నిరంతరం విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. 20 నుంచి 26 ఏళు ్లగా సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటివరకు తమకు శాశ్వత గుర్తింపు, పర్మినెంట్ సర్వీస్, సర్వీస్ బుక్స్, ఇతర ఉద్యోగ ప్రయోజనాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న ఇతర కార్మికుల వేతనాలు పెంచుతున్న సమయంలో తమను హెచ్ఎండబ్ల్యూఎస్‌కు బదిలీ చేసే ప్రక్రియ చేపట్టడం వల్ల తమకు ఆర్థికంగా నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ లెక్కల ప్రకారం సెప్టెంబర్ నుంచి తమకు రూ.19,500 వేతనం చెల్లించాల్సి ఉన్నప్పటికీ, వేతనాల పెంపు విషయంలో తమను విస్మరించారని తెలిపారు. అక్టోబర్ 4 నుంచి హెచ్ఎండబ్ల్యూఎస్‌కు హ్యాండోవర్ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారని, అక్కడ విధులు నిర్వహిస్తే తమకు సుమారు రూ.13,500 కంటే తక్కువ వేతనం వచ్చే అవకాశం ఉందని వాటర్‌మెన్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాల్లో భారీగా వ్యత్యాసం ఏర్పడితే ఇన్నేళ్లుగా సేవలందిస్తున్న తమపై, తమ కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. దీంతో తమను హెచ్ఎండబ్ల్యూఎస్‌కు బదిలీ చేయకుండా జీహెచ్ఎంసీలోనే కొనసాగించాలని ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్‌ను వారు కోరారు. ఇతర కార్మికులతో సమానంగా పెంచిన వేతనాలను చెల్లించడంతో పాటు, తమ దీర్ఘకాలిక సేవలను పరిగణనలోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సర్వీస్ బుక్స్ మంజూరు చేయడంతో పాటు అర్హతకు అనుగుణంగా ఇతర ఉద్యోగ ప్రయోజనాలు కల్పించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వాటర్‌మెన్‌లు డి. నగేష్, యాదగిరి, సంజీవ, సిద్ధులు, నవీన్, హరి, రాజు, ప్రేమ్, మహేష్, గౌస్, నజీర్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో సమస్యపై మాట్లాడి పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.

# నార్సింగిలో సెక్యూరిటీ వ్యవస్థను పటిష్టం చేయాలి

### గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నివాస సముదాయాల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని నార్సింగి పోలీసులు సూచించారు. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి సమక్షంలో ఎస్‌హెచ్‌ఓ, డీఐ, సెక్యూరిటీ ఏజెన్సీల ప్రతినిధులు, సెక్యూరిటీ గార్డులు, ఫెసిలిటీ మేనేజర్లు, గేటెడ్ కమ్యూనిటీలు, విల్లాలు, అపార్ట్‌మెంట్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భద్రతలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి సమయంలో నిద్రించడం, అనవసరంగా మొబైల్‌ఫోన్ వినియోగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాంగణాల్లోకి ప్రవేశించే వ్యక్తులు, వాహనాల వివరాలను నిబంధనల ప్రకారం తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే ఫెసిలిటీ మేనేజర్‌తో పాటు పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ప్రధాన గేట్లు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, ఇతర కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని అధికారులు సూచించారు. అవసరమైన సమయంలో పోలీసులకు అందించేందుకు సీసీటీవీ ఫుటేజీని సక్రమంగా



భద్రపరచాలని తెలిపారు.

**సెక్యూరిటీ ఏజెన్సీలకు ప్రత్యేక సూచనలు...**

సెక్యూరిటీ ఏజెన్సీలు చెల్లుబాటయ్యే పసార రిజిస్ట్రేషన్, సంబంధిత ధ్రువపత్రాలతోనే సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని పోలీసులు సూచించారు. గార్డుల గుర్తింపు, చిరునామా, ఇతర అవసరమైన వివరాలను పూర్తిగా ధ్రువీకరించి రికార్డుల్లో భద్రపరచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా సెక్యూరిటీ గార్డులు, ఫెసిలిటీ మేనేజర్లు, పోలీసుల మధ్య సమన్వయం ఉండాలని పేర్కొన్నారు. అలాగే ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, అత్యవసర సంప్రదింపు నంబర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద సంఘటన లేదా భద్రతకు ముప్పు కలిగించే పరిస్థితి ఎదురైతే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.



**సర్టిఫికెట్ల పరిశీలన...**

సమావేశంలో సెక్యూరిటీ ఏజెన్సీల సర్టిఫికెట్లు, పసార రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అధికారులు పరిశీలించారు. భద్రతా ప్రమాణాల అమలుకు సంబంధించి ఆయా సంస్థల ప్రతినిధులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ప్రతి సెక్యూరిటీ గార్డు బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, సెక్యూరిటీ ఏజెన్సీలు, ఫెసిలిటీ మేనేజర్లు తమ భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు.

# అధికారుల నిర్లక్ష్యంపై ప్రజావాణిలో వినూత్న నిరసన

అధికారుల కాళ్లు కడుగుతాం... మా పంట పొలాలను కాపాడండి

ప్రజావాణిలో బకెట్ తో వాటర్ తెచ్చి నిరసన తెలిపిన సామాజిక కార్యకర్త

సాగునీరు అందించడంలో ఇరిగేషన్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

కలెక్టర్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వినతి

బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున





**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల :** నేరేడుచర్ల మండలం జానాలదిన్న గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఎస్పి కాలువ ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించవలసిందిగా బహుజన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ప్రజావాణి లో దరఖాస్తు అందించారు. ప్రజావాణిలో బకెట్ తో వాటర్ తెచ్చి నిరసన తెలిపి వినుత్నంగా దరఖాస్తును సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రాంతానికి సంబంధించిన ఇరిగేషన్ సమస్యలపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులకు అనేక సార్లు మౌఖికంగా, లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాలువల మరమ్మతులు, నీటి సరఫరా, ఆక్రమణల తొలగింపు, కాలువల శుభ్రత వంటి సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనివల్ల రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు కూడా నెరవేరడం లేదనిజిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి, ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపించి, సమస్యలను వెంటనే పరిష్కరించేలా తగిన ఆదేశాలు జారీ చేయవలసిందిగా వారు కోరారు.

# చింతల్‌మెట్ ఉప్పర్‌పల్లిలో హస్తాల వీరన్న ఆలయ కోనేరు వద్ద వివాదం

## కాంపౌండ్ వాల్ నిర్మాణంపై భక్తుల అభ్యంతరం.. అధికారుల దృష్టికి సమస్య

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ పరిధి లోని చింతల్‌మెట్ ఉప్పర్‌పల్లిలోని హస్తాల వీరన్న దేవాలయానికి సంబంధించిన కోనేరు (గుండం) పక్కన కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టే అంశంపై స్థానిక భక్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రెవెన్యూ, పోలీసు అధికారులకు కూడా సమాచారం అందించారు. స్థానిక భక్తులు దేశం నర్సింగ్ యాదవ్, దండుగుల శ్రీనివాస్, తండా రాజు గౌడ్, బండ కృష్ణ యాదవ్, పులి కాశీనాథ్, శ్రీకాంత్ తదితరులు ఆలయానికి సంబంధించిన విషయంపై దేవాదాయ శాఖ అధికారులను కలిసి వివరించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, ఈఓ రమాదేవి ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్, మాజీ డివిజన్



బీజేపీ అధ్యక్షుడు జి. బాబురావు ఆలయానికి చేరుకుని సమస్యను పరిశీలించారు. అనంతరం రాజేంద్రనగర్ ఎంఆర్ఓ రాములు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. సమస్యపై స్పందించిన ఎంఆర్ఓ.. పోలీసు రక్షణతో స్థల పరిశీలన చేపట్టి, సంబంధిత అధికారులతో కలిసి పరిస్థితిని పరిశీలిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం అత్తాపూర్ సీఐ ఏ. సీతయ్యను కలిసి సమస్యను వివరించారు. ఆలయానికి సంబంధించిన దేవాదాయ శాఖ అధికారులు కూడా తమతో ఉన్నారని, స్థలాన్ని పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపినట్లు నాయకులు వెల్లడించారు. ఆలయానికి సంబంధించిన కోనేరు వద్ద నిర్మాణం విషయంలో స్పష్టత తీసుకురావాలని, అధికారుల సమక్షంలో స్థల పరిశీలన నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక భక్తులు కోరుతున్నారు. ఈ అంశంపై రెవెన్యూ, దేవాదాయ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి, విజయ్, సులేమాన్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు విక్రమ్‌చారి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ రాళ్లగూడ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసుల వివరాల ప్రకారం.. శంషాబాద్‌లోని రాయల్ విల్లాస్‌కు చెందిన కర్ల చంద్రశేఖర్ చౌదరి (30) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. సెప్టెంబర్ 28న తెల్లవారుజామున సుమారు 2:20 గంటల సమయంలో చంద్రశేఖర్ చౌదరి తన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిల్ టిఎస్07జెడబ్ల్యు0869పై రాళ్లగూడ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులోని స్క్రాప్ షాప్ ఎదురుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యారు. పోలీసుల ప్రాథమిక వివరాల ప్రకారం.. బైక్ అదుపుతప్పి జారిపడటంతో చంద్రశేఖర్‌కు ముక్కు వద్ద రక్తస్రావంతో పాటు నుదుటిపై స్వల్ప గాయమైంది. అనంతరం ఆయన మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై డయల్-112 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య సిగళ్లపల్లి కుమారి ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన భర్త బైక్ జారిపడటం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని, లేదా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఉండవచ్చని, ఇతర కారణం కూడా ఉండే అవకాశం ఉందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ఆధారంగా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బాహదూర్‌గూడ రైతుల భూ సమస్యలు కేటీఆర్ దృష్టికి

## భూములకు పట్టాలు ఇప్పించాలని రైతుల వినతి..

## సానుకూలంగా స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని బాహదూర్‌గూడ గ్రామానికి చెందిన రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్లొళ్ల కార్తిక్‌రెడ్డి సహకారంతో రైతులు పెద్ద సంఖ్యలో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఏళ్లుగా తమ భూములకు సంబంధించిన పలు సమస్యలను ఎదుర్కొంటున్నామని రైతులు కేటీఆర్‌కు వివరించినట్లు తెలిపారు. భూములకు హక్కులు, పట్టాలు తదితర అంశాలపై ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం తరఫున చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు వివరించిన సమస్యలను కేటీఆర్ సానుకూలంగా విన్నారని పార్టీ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే రైతుల భూములకు పట్టాలు ఇప్పించేందుకు తప్పకుండా కృషి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ భూ



సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 119వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కోణమొల్ల శ్రీనివాస్, 118వ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, 118, 119 డివిజన్ల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, రెండు డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ, సీనియర్ నాయకులు బూర్కుంట సతీష్, చెక్కల ఎల్లయ్య, మల్లేష్ బైరమోని, మండల అధ్యక్షుడు మోహన్‌రావు, 119వ డివిజన్ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి పరంధాములు, యువ నాయకుడు సాగర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్‌రాథోడ్, రాహుల్, గౌస్, శ్రీకాంత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాహదూర్‌గూడ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల లో ఘనంగా మాక్ పార్లమెంట్

ప్రజాస్వామ్య అంశాలపై విద్యార్థుల అవగాహనకు కార్యక్రమం

ప్రధానోపాధ్యాయులు బట్టు మధు

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల లో సోమవారం మాక్ పార్లమెంటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్పీకర్, ప్రధానమంత్రి ,వివిధ శాఖల మంత్రులు,ప్రతిపక్ష నాయకులు, సభ్యుల పాత్రలను చక్కగా పోషించారు. పార్లమెంట్ సెషన్స్ ఎలా జరుగుతాయో, పరిపాలన,శాసనాలు విధివిధానాల పట్ల అవగాహన పెంచుకుని పాత్రలను సమర్థవంతంగా పోషించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, రాజకీయాంశాలు ప్రజాస్వామ్యం,పరిపాలన,రాజ్యాంగ ఔనత్యం,సభా



నియమాలు నిబంధనలు, క్రమశిక్షణ ఇట్టి కార్యక్రమాల ద్వారా పెంపొందుతాయన్నారు. సాంఘిక శాస్త్ర సహోపాధ్యాయుడు జానయ్య విద్యార్థులకు గైడ్ గా వ్యవహరించగా, సహోపాధ్యాయులు రషీద్ ఖాన్, నెమ్మాది వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డి,భానుమతి,మాధవి,రాంమూర్తి బికోజి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.



# పేదలకు సంజీవని సీఎం సహాయనిధి: నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** కష్టకాలంలో పేద ప్రజలకు సీఎం సహాయనిధి సంజీవనిలా మారిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం చిట్కుల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గుమ్మడిదల మున్సిపాలిటీ కానుకుంటకు చెందిన కుమ్మరి రామదాసుకు రూ.60 వేల, ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన అడపా ఎల్లమ్మకు రూ.60 వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమ సంకల్పమన్నారు. సీఎం సహాయనిధిక...

# వృద్ధుల మధ్య ఐకాన్ హాస్పిటల్ మేనేజర్ పుట్టినరోజు వేడుకలు

## సేవా కార్యక్రమంతో జన్మదిన వేడుకలు..

## వృద్ధులతో ఆత్మీయంగా సజ్జల రాజిరెడ్డి





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్ :** పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా సేవా కార్యక్రమంతో జరుపుకున్నారు ఐకాన్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సజ్జల రాజిరెడ్డి. నల్లగొండ జిల్లా అవంతిపురం గ్రామంలోని గురు సాయి వెల్ఫేర్ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి కొంత సమయం గడుపుతూ పుట్టినరోజు ఆనందాన్ని పంచుకున్నారు. గత మూడేళ్లుగా తన జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలోనే నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వృద్ధుల మధ్య వేడుకలు నిర్వహించడం ద్వారా సామాజిక సేవ పట్ల తనకున్న నిబద్ధతను సజ్జల రాజిరెడ్డి చాటుకున్నారని ఐకాన్ హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.

# నూతన సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

## శాంతినగర్, వినాయకనగర్‌లో రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్, వినాయకనగర్ ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికుల సమక్షంలో ప్రారంభించారు. గౌరవ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులను టీ. ప్రేమ్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణయించిన ప్రమాణాల మేరకు నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపాలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యకర్తలు బాస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, గట్టయ్య, బుచ్చయ్య, నాని, యేసు, సుందర్, పరమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు కూడా పాల్గొని నూతన సీసీ రోడ్ల పనులు ప్రారంభం కావడంపై సంతోషం వ్యక్తం చేశారు.

# బాహదూర్‌గూడ రైతుల భూ సమస్యలు కేటీఆర్ దృష్టికి






## భూములకు పట్టాలు ఇప్పించాలని రైతుల వినతి..
## సానుకూలంగా స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని బాహదూర్‌గూడ గ్రామానికి చెందిన రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్లొళ్ల కార్తిక్‌రెడ్డి సహకారంతో రైతులు పెద్ద సంఖ్యలో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఏళ్లుగా తమ భూములకు సంబంధించిన పలు సమస్యలను ఎదుర్కొంటున్నామని రైతులు కేటీఆర్‌కు వివరించినట్లు తెలిపారు. భూములకు హక్కులు, పట్టాలు తదితర అంశాలపై ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు వివరించిన సమస్యలను



కేటీఆర్ సానుకూలంగా విన్నారని పార్టీ నాయకులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే రైతుల భూములకు పట్టాలు ఇప్పించేందుకు తప్పకుండా కృషి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 119వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కోణమొల్ల శ్రీనివాస్, 118వ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, 118, 119 డివిజన్ల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, రెండు డివిజన్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసింహ, సీనియర్ నాయకులు బూర్కుంట సతీష్, చెక్కల ఎల్లయ్య, మల్లేష్ బైరమోని, మండల అధ్యక్షుడు మోహన్‌రావు, 119వ డివిజన్ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి పరంధాములు, యువ నాయకుడు సాగర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాచమల్ల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్‌రాథోడ్, రాహుల్, గౌస్, శ్రీకాంత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాహదూర్‌గూడ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అత్తాపూర్‌లో అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం
### సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా నిర్వహణ..

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ డివిజన్‌లో సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సరిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు కీలకమైనవని అన్నారు. చిన్నారుల సంరక్షణ, పోషణ, మహిళలు--శిశువులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల అమలులో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో ముఖ్యమైన మైలురాయిని పూర్తి చేసిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారిక వివరాల ప్రకారం, మోదీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2025లో ప్రభుత్వాధినేతగా తన 25వ సంవత్సరంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను శాలువాలతో సత్కరించి అభినందించారు. తమ సేవలను గుర్తించి సన్మానించడం పట్ల అంగన్‌వాడీ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్, వనిత రెడ్డి, విజయ్ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, జి. రాజు, విజయస్వామి, అమర్ రెడ్డి, విజయ రెడ్డి, కృష్ణవేణి, శశికళ, రూకేష్ తదితరులతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో బాలాపూర్ గణేష్ హుండీ ఆదాయం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించిన హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించగా, మొత్తం రూ. 28,11,999 (ఇరవై ఎనిమిది లక్షల పదకొండు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయలు) ఆదాయం హుండీ కానుకల రావడం జరిగిందని ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి తెలిపారు. స్వామివారిపై అపారమైన భక్తి విశ్వాసాలతో తమ కానుకలను సమర్పించిన ప్రతి ఒక్క భక్తుడికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, భక్తులందరిపై బాలాపూర్ గణేష్ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## ఖమ్మంలో కదం త్రొక్కిన వేలాది రైతుకూలీలు
### అరుణపతాకాల ఎర్ర సముద్రమైన ఖమ్మం ఖిల్లా






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఏఐకేయంయస్ 4వజాతీయమహాసభల సందర్భంగా సోమవారం ఖమ్మం పురవీదులు ఎరుపు మయం అయ్యాయి. ఉభయతెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా, బీహార్, పంజాబ్, ఝార్ఖండ్,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన మహాసభలు ప్రతినిధులు, రైతుకూలీ లు ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శన స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మోదలై ఎర్రజెండాలు చేతబట్టి మయూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్, ఇల్లెందుక్రాస్ రోడ్ మీదుగా బహిరంగ సభాస్థలి యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల కు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది. ప్రదర్శన అగ్రభాగాన కొమ్ము కళాకారులు, గిరిజన కళాకారులు, బంజారా కళాకారులు,డబ్బు,కోలాటం బృందాల కళాప్రదర్శనలు ఆకట్టు కానున్నాయి. ఈప్రదర్శనకు వివిధ రాష్ట్రాల జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు నాయకత్వం వహించారు. ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య,ప్రదానం కార్యదర్శి అశీస్ మిట్టాల్,వెస్టుబెంగాల్ సుజయ్ ఝ, ఒరిస్సా నేత బాలచందర్ షడంగి, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, పంజాబ్ నిర్ణయంతో సింగ్, తెలంగాణా నుండి మండల వెంకన్న,వి.కోటేశ్వరరావు,బిక్షం, దుర్గాప్రసాద్,గౌని ఐలయ్య, జెవిచలపతి రావు, బండారి ఐలయ్య , ఆహ్వానసంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్, టి.వేణుతదితరులు నాయకత్వం వహించారు. ప్రదర్శన ఆసాంతం పట్టణ ప్రజలను ఆకట్టుకొంది. ప్రదర్శన ముందు కళా బృందాల ప్రదర్శన పట్టణ ప్రజలు ఆసక్తికరం గా లకించారు.

## నిస్వార్థ సేవలకు కేరాఫ్ అడ్రస్‌గా కేతావత్ విజయ--లింబియా నాయక్ దంపతులు
### పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల మధ్య నిర్వహిస్తూ సేవా స్ఫూర్తి చాటిన దంపతులు



**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** నిస్వార్థ సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ, తమ కుటుంబంలోని శుభకార్యాలను సమాజ సేవకు వేదికగా మలుచుకుంటున్న శ్రీమతి కేతావత్ విజయ (సిరి), శ్రీ లింబియా నాయక్ దంపతులు మరోసారి తమ సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. శ్రీమతి కేతావత్ విజయ (సిరి) పుట్టినరోజు సందర్భంగా సోమవారం మోకిల తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్సిళ్లు, పండ్లతో పాటు కంప్యూటర్ సిస్టమ్‌ను అందజేశారు. విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తూ వారికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా లింబియా నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు, అక్కడి విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులు తనకు పూర్తిగా తెలుసునన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాల నేపథ్యం నుంచే వచ్చానని, అందువల్ల విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకోగలనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యను అభ్యసించడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో తమ కుటుంబంలోని ముఖ్యమైన వేడుకలను విద్యార్థుల మధ్య నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంటుందని పేర్కొన్నారు. పుట్టినరోజు వేడుకలు, వివాహ వేడుకలు వంటి సందర్భాలను కూడా సేవా కార్యక్రమాలకు ఉపయోగించుకోవడం తమకు ఎంతో ఇష్టమని తెలిపారు. విద్యార్థులు తాము ఎవరికీ తక్కువ కాదనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, కష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులకు, తండాకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటికే పాఠశాలకు సౌండ్ సిస్టమ్, విద్యార్థులకు టై, బెల్ట్, ఐడెంటిటీ కార్డులు, షూస్‌తో పాటు వివిధ విద్యా సంబంధిత సామగ్రిని అందించినట్లు లింబియా నాయక్ తెలిపారు. పాఠశాలకు భవిష్యత్తులో ఏ అవసరం ఉన్నా తన వంతు సహకారం అందించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కేతావత్ విజయ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాములు, ఉపాధ్యాయులు కే. శివకుమార్, జె. భక్తప్ప, సునీత తదితరులు పాల్గొన్నారు.



## జెన్నాయిగూడలో ఘనంగా వినాయక నిమజ్జనం...!
### ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, చిన్నారుల నృత్యాలతో సందడి
### వేలంలో లడ్డూను కైవసం చేసుకున్న పొట్టోళ్ల భాస్కర్

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామం జెన్నాయిగూడలోని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయంలో గణేష్ నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడిని ఆటపాటలు, డప్పు వాయిద్యాలు, చిన్నారుల నృత్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అనంతరం నిర్వహించిన వేలంపాటలో వినాయకుడి లడ్డూను పొట్టోళ్ల భాస్కర్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్, రచ్చ లక్ష్మణ్, పిట్టల శ్రీశైలం, పాశం నరసింహ, ఎరుకల సహదేవ్, మునగాని నవీన్, ఉప్పునూతల యాదయ్య, ఉప్పునూతల సత్తయ్య, లాలయ్య, పొట్టోళ్ల భాస్కర్, పాలకుర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్‌ను బాయిల్డ్ రైస్‌గా తీసుకోవాలి
### మంత్రికి మిర్యాలగూడ రైస్ మిల్లర్ల వినతి

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, సెప్టెంబరు 28: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సన్నరకం ధాన్యం మిల్లులకు చేరడం ప్రారంభమైన నేపథ్యంలో.. గోదాముల్లో నిల్వ ఉన్న సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్)ను బాయిల్డ్ రైస్‌గా తీసుకోవాలని మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు.సోమవారం మిర్యాలగూడలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మిల్లర్ల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి తమ సమస్యలను వివరించారు. 2026-27 ఖరీఫ్ సీజన్ సన్నరకం ధాన్యం మిల్లులకు రావడం ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటికే మిల్లుల గోదాముల్లో సీఎంఆర్ నిల్వలు ఉండటంతో.. కొనుగోలు చేసిన సన్నరకం ధాన్యాన్ని నిల్వ చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.మిల్లుల వద్ద ఉన్న సీఎంఆర్‌ను బాయిల్డ్ రైస్‌గా తీసుకునేలా చర్యలు చేపట్టాలని, ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను త్వరితగతిన పూర్తిచేసి మిల్లర్లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బి. వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్య, కోశాధికారి గందె రాము, ఉపాధ్యక్షుడు గోళ్ల రామశేఖర్, కార్యదర్శి పోలిశెట్టి ధనుంజయ, మాజీ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు సింగిరికొండ వేణునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధిగా పొట్ట మధుకర్

**మంచిర్యాల, సెప్టెంబరు 28 (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి (స్పోక్స్‌పర్సన్)గా పొట్ట మధుకర్ నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్నందుకు ఆయనకు ఈ బాధ్యత అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు.



# పాందేనవాగు ఎస్ఎన్‌డిపి పనులపై అధికారుల పరిశీలన

## నాలా వెడల్పు, క్యారీయింగ్ కెపాసిటీ, ఆక్రమణలపై సిటిజన్స్ కౌన్సిల్ కీలక సూచనలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): పాందేనవాగు నాలాపై కొనసాగుతున్న రూ.99 కోట్ల ఎస్ఎన్‌డీపీ (వ్యూహాత్మక నాలా అభివృద్ధి కార్యక్రమం) డ్రైనేజీ ప్రాజెక్టు పనులను సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజనీర్, ఎస్ఎన్‌డీపీ, ఇతర ఇంజనీరింగ్ అధికారులు సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, నాలా వెడల్పు, వరద నీటి ప్రవాహ సామర్థ్యం, ఆక్రమణలు తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ది సిటిజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ ధూళిపాల సీతారాం, అధ్యక్షుడు బి. ఉపేంద్రనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పాందేనవాగు నాలా అలైన్‌మెంట్, వెడల్పులో ఉన్నట్లు పేర్కొన్న వ్యత్యాసాలు, వివిధ ప్రాంతాల్లోని ఆక్రమణలు, బుల్కాపూర్ నాలా పరిస్థితిపై వారు అధికారులతో చర్చించారు. నాలా వెడల్పు విషయంలో ఇరిగేషన్ శాఖ జారీ చేసిన ఎన్‌ఓసీల్లో పేర్కొన్న కొలతలు, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను సాంకేతికంగా పునఃపరిశీలించాలని సిటిజన్స్ కౌన్సిల్ కోరింది. భవిష్యత్‌లో భారీ వర్షాలు, వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టు డిజైన్, నాలా సామర్థ్యాన్ని శాస్త్రీయంగా నిర్ధారించాలని సూచించింది. పంచవతి కాలనీ సమీపంలోని షేక్‌పేట్ కల్వర్టు క్యారీయింగ్ కెపాసిటీపై వ్యవస్థాపక చైర్మన్ ధూళిపాల సీతారాం ప్రత్యేకంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భారీ వర్షాల సమయంలో వచ్చే గరిష్ట వరద ప్రవాహాన్ని కల్వర్టు సమర్థంగా తట్టుకునేలా తగిన హైడ్రాలిక్ సామర్థ్యాన్ని నిర్ధారించాలని కోరారు. నాలా విస్తరణ పనులతో పాటు కల్వర్టుల సామర్థ్యాన్ని కూడా సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంజలి గార్డెన్స్‌లో టీమ్4 స్పేస్ కన్‌స్ట్రక్షన్‌కు సంబంధించిన అనుమతులు లేని డ్రైనేజీ లైన్ ఏర్పాటు లేదా కనెక్షన్‌పై స్థానిక నివాసితులు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను సిటిజన్స్ కౌన్సిల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది. ఈ డ్రైనేజీ లైన్ వల్ల నివాస ప్రాంతంపై పడే ప్రభావం, డ్రైనేజీ ప్రవాహం, భవిష్యత్‌లో తలెత్తే సమస్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించింది. సంబంధిత డ్రైనేజీ లైన్‌కు అనుమతులు, సాంకేతిక ఆమోదం, నిబంధనల అనుసరణ వంటి అంశాలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మారిచెట్టు--పంచవతి కాలనీ రోడ్డు విస్తరణ, విజయేత సూపర్‌మార్కెట్ నుంచి చిత్రపురి మోడల్ రోడ్ వరకు ప్రతిపాదిత స్లిప్ రోడ్--కమ్--బాక్స్ డ్రెయిన్, బటర్‌ఫ్లై జంక్షన్--కేజీఎన్ జెరాక్స్ రోడ్డు సమస్యలను కూడా కౌన్సిల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. అలాగే ఆర్ఎంసీ ప్లాంట్ కారణంగా ఏర్పడుతున్న ధూళి, కాలుష్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. డ్రైనేజీ ప్రాజెక్టు అమలులో నాలా వెడల్పు, వరద నీటి క్యారీయింగ్ కెపాసిటీ, ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ లైన్ల చట్టబద్ధత, రహదారుల పునరుద్ధరణ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సిటిజన్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది. పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎంసీ కమిషనర్ ఆదేశించినట్లు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. ప్రాజెక్టు పనులు పూర్తయ్యే నాటికి వరద ముప్పును తగ్గించడంతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన డ్రైనేజీ సౌకర్యం అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# ఈసీఐలో ఏకపక్ష నిర్ణయాలకు నిరసన

### ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

### సీపీఐ నేత పాలమాకుల జంగయ్య




గండిపేట(క్రైమ్ మిర్రర్): ఎన్నికల సంఘంలో ఏకపక్ష నిర్ణయాల వల్ల తీవ్రమైన అవకతవకలకు అవకాశం ఏర్పడుతోందని ఆరోపిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అధ్యక్షత వహించగా, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. ఈసీఐలో ముగ్గురు సభ్యుల కమిటీ ఉన్నప్పటికీ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓటర్ల పేర్లు తొలగించారని, దీనివల్ల అర్హులైన ఓటర్ల హక్కులకు నష్టం కలిగే ప్రమాదం ఉందని అన్నారు. సుమారు 13 కోట్ల ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయన్నది తమ ఆందోళనలో ప్రధాన అంశమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులకు బాధ్యత వహిస్తూ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అయితే, ఈసీఐ ఇటీవల విడుదల చేసిన ప్రకటనలో దేశవ్యాప్త ఎస్ఐఆర్‌కు సంబంధించిన నిర్ణయం ముగ్గురు కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నట్లు స్పష్టం చేసింది. మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియలో 13 కోట్లకు పైగా పేర్లు డ్రాఫ్ట్ ఓటరు జాబితాల నుంచి తొలగించబడ్డాయని వచ్చిన ఆరోపణలపై వివిధ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ప్రతిపక్షాలపై ఒత్తిడి తెస్తోందని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ ఆరోపణలు రాజకీయ విమర్శలేనని, వాటిపై సంబంధిత వర్గాల వాదనలు వేరుగా ఉన్నాయని పేర్కొంటూ ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, పారదర్శకంగా పనిచేయడం ప్రజాస్వామ్యానికి అత్యంత అవసరమని జంగయ్య అన్నారు. ఓటర్ల జాబితాల సవరణలో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని జంగయ్య విమర్శించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతాన్ని రాజకీయ అంశంగా ఉపయోగించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, సీపీఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావుతో పాటు రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి, ముత్యాల యాదిరెడ్డి, టీ. రామకృష్ణ, కామేడి శేఖర్‌రెడ్డి, పబ్బతి లక్ష్మణ్, పల్నాటి యాదయ్య, ఆరు యాదగిరి, నీలమ్మ, పి. శివకుమార్, ఎం.ఏ. రియాజ్, దత్తు నాయక్, కే. చందు యాదవ్, మల్లేష్, పాలమాకుల శ్రీశైలం, కే. శ్రీనివాస్, ఆనంద్ గౌడ్, విజయ్ ఆనంద్ గౌడ్, గిలక రాజు, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ డివిజన్‌లో సీఎంసీ కమిషనర్ శ్రీజన పర్యటన

### బుల్కాపూర్ నాలా ఆక్రమణల పరిశీలన.. రోడ్డు విస్తరణకు చర్యలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): మణికొండ డివిజన్--127లో సీఎంసీ కమిషనర్ శ్రీమతి శ్రీజన సోమవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా బుల్కాపూర్ నాలాను పరిశీలించిన ఆమె.. నాలా పరిధిలో ఉన్న ఆక్రమణలు, వాటి కారణంగా రహదారి విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాలా పరిధిలోని ఆక్రమణల కారణంగా రహదారి విస్తరణ పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని అధికారులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నాలా ఆక్రమణల సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని శ్రీజన తెలిపారు. బుల్కాపూర్ నాలా సమస్యకు పరిష్కారం లభిస్తే రహదారి వెడల్పు (రోడ్ వైడనింగ్) పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు భవిష్యత్‌లో పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి విస్తరణకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నాలా ఆక్రమణలు, డ్రైనేజీ సమస్యలు, రహదారి విస్తరణ అంశాలపై సమగ్రంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. కమిషనర్ పర్యటనతో బుల్కాపూర్ నాలా సమస్యకు పరిష్కారం లభించి, రోడ్డు విస్తరణ పనులు వేగవంతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కందుకూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన.. పాల్గొన్న శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరును, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలను నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నిరసనలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారిజాత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును రక్షించాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని పేర్కొన్నారు. డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడు శ్రీనివాస్ తదితర శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరులో నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటు కీలకమని, ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత పాటించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించిన యువకుడి మృతితో విషాదం.. యువతి ఆత్మహత్య

### శంషాబాద్ సిద్ధేశ్వర్ కాలనీలో ఘటన..

### రాసిన నోట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు



గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. సిద్ధేశ్వర్ కాలనీలో బూర నర్మద(19) ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 27న రాత్రి సుమారు 7 గంటల సమయంలో నర్మద మృతిచెందినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. తన అక్క నివాసంలోని బెడ్‌రూమ్‌లో నర్మద చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకున్న స్థితిలో కనిపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఆమెను కిందకు దించగా అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలో నర్మద చేతిరాతతో రాసినట్లు భావిస్తున్న ఓ నోట్ కూడా లభించినట్లు పోలీసులు వెల్లడించారు. ఆ నోట్‌తో పాటు ఫిర్యాదుదారుడి వాంగ్మూలం ఆధారంగా.. నర్మద సిద్ధార్థ్ బెజాని గౌడ్ అనే యువకుడిని ప్రేమించినట్లు తెలుస్తోందని పోలీసులు తెలిపారు. సుమారు 15 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్ధార్థ్ మృతి చెందడంతో నర్మద తీవ్ర మనోవేదనకు గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించి, లభించిన ఆధారాలను సేకరించడంతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. లభించిన ఆధారాలు, నోట్, ఇతర వివరాలను పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులు తెలిపారు.

## పార్కుల అభివృద్ధిపై జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి పరిశీలన

### యూబీడీ విభాగం అధికారులతో కలిసి పార్కుల తనిఖీ



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ జోన్‌లోని పార్కుల అభివృద్ధి, నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి యూబీడీ విభాగం అధికారులతో కలిసి పలు పార్కులను పరిశీలించారు. పార్కుల్లో పచ్చదనం, మొక్కల సంరక్షణ, పారిశుద్ధ్యం, ప్రజలకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. పార్కుల నిర్వహణలో లోపాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు నగరంలో పచ్చదనం పెంపొందించేలా పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మొక్కల సంరక్షణ, పచ్చదనం పెంపు, పార్కుల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. పార్కుల నిర్వహణలో యూబీడీ విభాగం సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గానగర్‌లో ఘనంగా గణనాథుని లడ్డూ వేలం

### రూ.85 వేలతో లడ్డూను సొంతం చేసుకున్న అడ్డే పవన్ కళ్యాణ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): దుర్గానగర్‌లో సనాతన్ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డూ వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ఈ వేలంపాటలో చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుని లడ్డూను సొంతం చేసుకునేందుకు పలువురు పోటీపడటంతో వేలంపాట ఆద్యంతం ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగింది. చివరికి రూ.85 వేల ధరకు టీమ్ సనాతన్ తరఫున అడ్డే పవన్ కళ్యాణ్ లడ్డూను దక్కించుకుని వేలంలో విజేతగా నిలిచారు. లడ్డూ వేలం ముగిసిన అనంతరం విజేత పవన్ కళ్యాణ్‌ను నిర్వాహకులు, భక్తులు అభినందించారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గణనాథుని లడ్డూ వేలం ద్వారా భక్తుల్లో ఐక్యత, ఆధ్యాత్మిక భావన పెంపొందడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కైలాష్, స్వాగత్, వికాస్, ముకేష్, రాకేష్, బంటీ, వీరేష్, నవీన్, అమర్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

# యువ శౌర్య సేనకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి డీఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో శంకర్‌పల్లికి చెందిన యువ శౌర్య సేన ప్రతినిధులకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. ఇటీవల గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మహా కరాటే ప్రదర్శనలో సుమారు 2,500 మంది పాల్గొనగా, వారిలో 1,212 మంది గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో శంకర్‌పల్లికి చెందిన యువ శౌర్య సేనకు 18 గిన్నిస్ వరల్డ్ రికార్డులు లభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ శౌర్య సేన వ్యవస్థాపకులు, అధ్యక్షులు రవీందర్ లంటూ యాదవ్, చేవెళ్ల సుశ్రుత్ రెడ్డిలను ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మెడల్, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సత్కరించారు. యువ శౌర్య సేన సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డులను అభినందిస్తూ ఎంపీ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

**యువత క్రీడల్లో రాణించాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చన్నారు. శంకర్‌పల్లి ప్రాంతానికి చెందిన యువత గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం అభినందనీయమని, యువ శౌర్య సేన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండాలని ఆయన సూచించారు.

**యువతను ప్రోత్సహించడమే లక్ష్యం: రవీందర్ యాదవ్ లంటూ**



యువ శౌర్య సేన అధ్యక్షులు రవీందర్ యాదవ్ లంటూ మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన వేదిక కల్పించడమే యువ శౌర్య సేన ప్రధాన లక్ష్యమన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన మహా కరాటే ప్రదర్శనలో తమ సంస్థకు చెందిన పలువురు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తమ సంస్థకు 18 గిన్నిస్ వరల్డ్ రికార్డులు రావడం వెనుక క్రీడాకారుల కృషి, శిక్షకుల మార్గదర్శకత్వం, సహకరించిన ప్రతి ఒక్కరి ప్రోత్సాహం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా యువత కోసం క్రీడా, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా నాయకులు రాజగోపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం, జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు చెందిప్ప దయాకర్ రెడ్డి, సేవా సంకల్ప్ అభియాన్ కన్వీనర్ బీర్ల సురేష్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు, కో-కన్వీనర్ స్రవంతి గౌడ్, కో-కన్వీనర్ ఆర్. వెంకట్రాంరెడ్డి, రాములు గౌడ్, జయరాం రెడ్డి, మిర్జాగూడ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ బస్టాండ్‌లో విద్యార్థినికి గాయాలు

### బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదం..

### డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికుల ఆరోపణ



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 28: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ బస్టాండ్‌లో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన కుసంగి సంజన (17) దౌల్తాబాద్‌లోని సాయి రిషి వొకేషనల్ కాలేజీలో చదువుతోంది. కాలేజీ నుంచి ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్‌కు వచ్చిన సమయంలో నర్సాపూర్--జోగిపేట బస్సు అక్కడికి వచ్చింది.బస్సు నిలిపే సమయంలోనే సంజన బస్సు ఎక్కేందుకు ప్రయత్నించగా, బస్సు కదులుతుండటంతో అదుపుతప్పి కిందపడింది. దీంతో ఆమె కాలుకు తీవ్ర గాయమై, ఫ్యాక్చర్ అయినట్లు సమాచారం. వెంటనే ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బస్సును బస్టాండ్‌లో సరిగ్గా నిలపకుండా వేగంగా తీసుకురావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బస్సులను బస్టాండ్లలో జాగ్రత్తగా నడపాలని వారు కోరారు.

## చట్టాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన పరిగి షీటీం సిబ్బంది



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా, పరిగి శ్రీనివాస్ ఆదేశాల మేరకు కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు సోమవారం పరిగి సబ్ డివిజన్ షీటీం సిబ్బంది చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు బాలికల భద్రతే షీంటీ ముఖ్య ఉద్దేశమని, బాలికలపై జరుగుతున్నాయి నేరాలు నిర్భయ చట్టం పోస్కో ఆక్టివ్ గురించి బాల కార్మిక వ్యవస్థ బాల్య వివాహాలు నిర్మూలన కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా మద్యపాన నిషేధం ట్రాఫిక్ రూల్స్ బ్యాంకింగ్ ఆన్లైన్ ట్రిక్స్ నిషేధం వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. బాలికలకు అత్యవసర సేవలు 100 డైల్ షీటీం నంబర్ 181, సీసీ కెమెరాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ఆంటీ డ్రగ్స్ 1908, సైబర్ క్రైమ్ నెంబర్ 1930 చైల్డ్ లైన్ 1098 వంటి అత్యవసర సేవలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని, జెండర్ ఈక్వాలిటీ, జెండర్ సెన్సిటివిటి వంటి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ కే జ్యోతి, ఉపాధ్యాయ సిబ్బంది షీ టీం సభ్యులు సరిత శోభ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రైతు సమస్యపై దరఖాస్తు స్వీకరణ

**పంట పొలాలకు దారి కల్పించాలని రైతు నరసింహులు వినతి**




**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బుల్కాపూర్ గ్రామానికి చెందిన రైతు నరసింహులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు దారి కల్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. తమ పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను పరిష్కరించి దారి కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. రైతు సమర్పించిన దరఖాస్తును సంబంధిత తహసీల్దార్‌కు పంపించి, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 20 మంది మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా శంకర్‌పల్లి ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో దోపిడీకి చెక్....!





**ఆలయ ఈవో మోహన్ రావు సంచలన నిర్ణయం...!**

**భక్తులు సమర్పించే కానుకలు, విరాళాలు హుండీలోనే వేయాలి --- ఈవో మోహన్ రావు**

**విరాళాలు ఇచ్చినవారు రసీదు తప్పకుండా తీసుకోవాలి --- ఈవో..!**

**హుండీలోనే కానుకలు వేయండి.. ఆన్‌లైన్ వసూళ్లు నమ్మొద్దు --- ఈవో మోహన్ రావు హెచ్చరిక**

**ఆలయంలో డబ్బులు డిమాండ్ చేస్తే మా దృష్టికి తీసుకురండి...ఆలయ ఈవో మోహన్ రావు**

**అమ్మవారికి చెందవలసిన విరాళాలు పక్కదారి పడుతున్నాయని భక్తుల అనుమానం...!**

**అమ్మవారి సొమ్ము పక్కదారి..! భక్తుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఈవో**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలోని ప్రసిద్ధ శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో విరాళాల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్లపై ఆలయ ఈవో మోహన్ రావు కొరడా ఝుళిపించారు.అమ్మవారికి చెందాల్సిన కానుకలు, విరాళాలు పక్కదారి పడుతున్నాయని భక్తుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఆయన వెంటనే స్పందించారు. భక్తులు ఎవరూ ఆన్‌లైన్‌లో గానీ, వ్యక్తిగతంగా గానీ డబ్బులు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

**భక్తులకు ఈవో మోహన్ రావు సూచనలు:**

౧ భక్తులు సమర్పించే ప్రతి రూపాయి హుండీలోనే వేయాలి. విరాళం ఇస్తే కచ్చితంగా రసీదు తీసుకోవాలి. ఆలయంలో ఎవరైనా అర్చకులు, సిబ్బంది అదనంగా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఆలయ కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆలయంలో అన్నప్రసాద వితరణ ఎవరైనా చేసుకోవచ్చు ఆలయ అభివృద్ధికి భక్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ లక్ష్మీనర సింహస్వామి యూత్ లో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక

### నూతన అధ్యక్షుడుగా గోనెమోని దేవేందర్ ముదిరాజ్

### వచ్చే ఏడాది వినాయక విగ్రహ దాతగా నక్క శ్రీకాంత్ యాదవ్ ప్రకటన



**మహేశ్వరం ప్రతినిధి క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామం జెన్నాయిగూడలో శ్రీ లక్ష్మీనరసింహ యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా గోనెమోని దేవేందర్ ముదిరాజ్(రాజు) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, యువత సంక్షేమానికి, సేవా కార్యక్రమాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే సంవత్సరం వినాయక విగ్రహ దాతగా నక్క శ్రీకాంత్ యాదవ్ ను ప్రకటించారు.నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు: జెల్లపల్లి బాలరాజ్, పాలకుర్ల రాజు,గోనెమోని శ్రీధర్, అందె యశ్వంత్ ప్రధాన కార్యదర్శి: గోనెమోని జయప్రకాష్ సహాయ కార్యదర్శులు: జెల్లపల్లి జగన్, పిట్టల శివశంకర్, గోనెమోని మహేష్ బాబు, మేకల యాదగిరి కోశాధికారులు: అందె మహేష్, నక్క విక్రమ్ సాంస్కృతిక కార్యదర్శులు: పిట్టల రవి, జెల్లపల్లి దినేష్

క్రీడా కార్యదర్శులు: గోనెమోని మహేష్, గూదె కార్తీక్, రమేష్ బాబు సోషల్ మీడియా కన్వీనర్లు: గోనెమోని శ్రీకర్, పాలకుర్ల వినీత్, గోనెమోని అభినయ్ తేజ కార్యవర్గ సభ్యులు: పిట్టల శ్రీకాంత్, నక్క మహేష్, అందె అభిలాష్, గోనెమోని వంశీ, నీలం మహేష్, నీలం హరికృష్ణ, ఈటమోని రాజేష్, ఆకుల శివకుమార్, నక్క దీక్షిత్, గోనెమోని యశ్వంత్, తలారి వంశీ, ఈటమోని నిఖిల్, నీలం రాజేష్, నరాల రణధీర్, సామ యశ్వంత్, శ్రీశైలం, పాలకుర్ల వంశీ, సామ రాకేష్, గోసుల ప్రవీణ్, మేకల దినేష్, గోనెమోని హర్షవర్ధన్, జెల్లపల్లి అర్జున్, నీలం తరుణ్, గోనెమోని ప్రశాంత్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.